RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 23, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 24 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

పాంపీలో పురాతన 'మెషిన్ గన్'.. వెలుగులోకి 2000 ఏళ్ల నాటి యుద్ధ రహస్యం!

పాంపీ గోడలపై, పురాతన 'మెషిన్ గన్' లాంటి ఆయుధం వాడిన గుర్తులు

క్రీ.పూ. 89లో రోమన్ జనరల్ సూలా ఈ దాడి చేసినట్లు పరిశోధకుల నిర్ధారణ

2లో

శస్త్రచికిత్స కారణంగా రాలేకపోతున్నాను

నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

ఆయన కుమారుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోన్

శస్త్రచికిత్స కారణంగా తాను అంత్యక్రియలకు రాలేకపోతున్నట్లు పవన్ విచారం

నాదెండ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప ముఖ్యమంత్రి మిగతా..2లో

అమరావతి రాజధానిగా కొత్త మ్యాప్ విడుదల

- కొత్త మ్యాప్ విడుదల చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం
- కొత్త మ్యాప్ లో ఏపీ రాజధానిగా అమరావతి

2లో

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ

రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలి

పెట్టుబడి ఒప్పందాలు వేగంగా అమల్లోకి

- కంపెనీలకు సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచన
- ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సూచన
- "ప్రభుత్వ విధానం ప్రకారం.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలి
- పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలి

హైదరాబాద్: వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు వేగంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌తో పాటు.. ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూల పురోగతిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ విధానం ప్రకారం.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలి.

మిగతా..2లో

క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

2లో

అరేబియా సముద్రంలో క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు వెల్లడి

ఈ నెల 20 నుంచి 21 వరకు పాకిస్థాన్ నోటమ్ జారీ

ఈ నెల 22 నుంచి 25 వరకు భారత్ నోటమ్ జారీ

చిన్న గెలాక్సీలలోనూ బ్లాక్ హోల్స్.. భారత శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త కోణం

2లో

పాలపుంత చుట్టూ ఉన్న చిన్న గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉండొచ్చని భారత శాస్త్రవేత్తల అధ్యయనం వెల్లడి

ఈ పరిశోధన చేపట్టిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు

2లో

తిరుమలలో భక్తుల రద్దీ.. ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.43 కోట్లు

- శ్రీవారిని దర్శించుకున్న 65,354 మంది భక్తులు
- తలనీలాలు సమర్పించిన 25,550 మంది యాత్రికులు
- సర్వదర్శనానికి 8 గంటల సమయం, 5 కంపార్ట్‌మెంట్లలో నిరీక్షణ

- అత్యంత పురాతన ఓడల నుంచి ఆధునిక నౌకల శకలాలు వరకు ఉన్నాయి
- స్పెయిన్‌కు చెందిన కొందరు పురావస్తు శాస్త్రవేత్తలు 2020-2023 మధ్య సర్వే

ఢిల్లీ: అంతర్జాతీయ సరకు రవాణాలో జలసంధి పాత్ర ఎంత కీలకమో హర్మూజ్ పరిణామాలతో స్పష్టమైంది. అలాంటి మరో కీలక జలసంధికి సంబంధించి ఓ ఆసక్తికర వార్త తాజాగా బయటికొచ్చింది. ఐరోపా, ఆఫ్రికాను వేరుచేసే 'జిబ్రాల్టర్ జలసంధి'లో ఓ చోట 124 నౌకల శకలాలను ఃఃః

పాంపీలో పురాతన 'మెషిన్ గన్'..
వెలుగులోకి 2000 ఏళ్ల నాటి యుద్ధ రహస్యం!

ఢిల్లీ: పాంపీ నగరం అనగానే క్రీ.శ. 79లో వెసువియస్ అగ్నిపర్వతం బద్దలై బూడిద కింద సమాధి కావడం గుర్తుకొస్తుంది. కానీ, ఆ వినాశనానికి సుమారు 170 సంవత్సరాల ముందే అక్కడ జరిగిన ఓ భీకర యుద్ధానికి సంబంధించిన కీలక ఆధారాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పురాతన కాలం నాటి 'మెషిన్ గన్'గా పిలిచే 'పాలిబోలోస్' అనే శక్తిమంతమైన ఆయుధాన్ని అక్కడ వాడినట్లు పరిశోధకులు గుర్తించారు. ఇటలీకి చెందిన కాంపానియా, బోలోగ్నా యూనివర్సిటీల పరిశోధకులు అధునాతన లేజర్ స్కానింగ్ , 3డి డిజిటల్ ఇమేజింగ్ టెక్నాలజీ సహాయంతో ఈ ఆవిష్కరణ చేశారు. పాంపీ ఉత్తర ప్రాంతంలోని కోట గోడలపై బాణాల దాడికి సంబంధించిన ప్రత్యేకమైన గుర్తులను గుర్తించారు. సాధారణ కాటపల్ట్ దాడుల్లా కాకుండా, ఈ గుర్తులు చిన్నవిగా, గుంపులుగా ఉన్నాయి. ఒకే చోటు నుంచి వేగంగా బాణాలను ప్రయోగించడం వల్లే ఇలాంటి గుర్తులు ఏర్పడతాయని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. ఈ దాడి క్రీ.పూ. 89లో రోమన్ జనరల్ లూసియస్ కార్నెలియస్ సూలా పాంపీని ముట్టడించినప్పుడు జరిగిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తన తూర్పు మధ్యధరా సైనిక చర్యల సమయంలో సూలా ఈ అధునాతన ఆయుధాన్ని, దాని టెక్నాలజీని పొంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పాలిబోలోస్ అనేది ఒకేసారి అనేక బాణాలను వేగంగా సంధించగల రిపీటింగ్ కాటపల్ట్. గ్రావిటీ ఫీడ్ మ్యాగజైన్ సహాయంతో బాణాలను ఆటోమేటిక్‌గా లోడ్ చేసుకుని నిరంతరాయంగా దాడి చేయగల సామర్థ్యం దీనికి ఉంది. ఈ ఆయుధానికి సంబంధించిన భౌతిక అవశేషాలు ఏవీ లభించనప్పటికీ, గోడలపై ఉన్న ఈ బాలిస్టిక్ గుర్తులే దాని వాడకానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం గ్రంథాల్లో మాత్రమే ప్రస్తావన ఉన్న పాలిబోలోస్ ఆయుధం వాస్తవంగానే ఉనికిలో ఉండేదని ఈ పరిశోధన నిరూపించింది. ఈ వివరాలు ఎండీపీఐ (ఎండీపీఐ) జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

ఢిల్లీ: అరేబియా సముద్రంలో క్షిపణి విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు భారత, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి నోటమ్ (నోటీసెస్ టు ఎయిర్‌మెన్) జారీ చేశాయి. క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇరుదేశాలు తెలిపాయి. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ఆయా దేశాలు నోటమ్, మారిటైమ్ అడ్వైజరీ వంటివి జారీ చేయడం సహజమే. అయితే ఇప్పుడు రెండు దేశాలు ఒకేసారి నోటమ్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. ఏప్రిల్ 20 తెల్లవారుజామున 3 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. 200 కిలోమీటర్ల మేర క్షిపణి విన్యాసాల జోన్‌గా పాకిస్థాన్ ప్రకటించింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ విన్యాసాలకు హెచ్చరికలు జారీ చేసింది. భారత్ 400 కిలోమీటర్ల మేర క్షిపణుల విన్యాసం కోసం జోన్‌గా ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన సంవత్సరం తర్వాత ఇరుదేశాలు ఆయుధ పరీక్షలపై ప్రకటన చేయడం గమనార్హం.

చిన్న గెలాక్సీలలోనూ బ్లాక్ హోల్స్.. భారత శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త కోణం

ఈ పరిశోధన భవిష్యత్ టెలిస్కోపుల ద్వారా చేసే అధ్యయనాలకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందని వ్యాఖ్య

ఢిల్లీ: విశ్వంలో అతిపెద్ద గెలాక్సీల కేంద్రాల్లోనే కాకుండా అతి చిన్న గెలాక్సీలలోనూ కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఉండే అవకాశం ఉందని భారత శాస్త్రవేత్తల తాజా అధ్యయనం వెల్లడించింది. మన పాలపుంత గెలాక్సీ చుట్టూ పరిభ్రమించే మరుగుజ్జు గోళాకార గెలాక్సీలలో మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయని తమ డేటా సూచిస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వివరాలను సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన కె. ఆదిత్య, అరుణ్ మంగళం ఈ కీలక అధ్యయనం చేపట్టారు. వీరు నక్షత్రాలు, డార్క్ మ్యాటర్ హేలో, కేంద్రంలోని కృష్ణబిలం అనే మూడు గురుత్వాకర్షణ భాగాలతో కూడిన డైనమిక్ మోడళ్లను రూపొందించారు. అత్యంత నాణ్యమైన స్టెల్లార్ కైనమాటిక్ డేటాను ఉపయోగించి, ఈ గెలాక్సీలలో నక్షత్రాలు ఎలా కదులుతున్నాయో విశ్లేషించారు. ఒకవేళ ఆ గెలాక్సీల కేంద్రంలో కృష్ణబిలం ఉంటే, దాని ద్రవ్యరాశిని అంచనా వేయడానికి ఈ సమాచారాన్ని ఉపయోగించారు. ఈ పరిశోధనపై అరుణ్ మంగళం మాట్లాడుతూ.. "మా మోడళ్లు, డేటాను పరిశీలించినప్పుడు ఈ మరుగుజ్జు గెలాక్సీలలోని కేంద్ర కృష్ణబిలాల ద్రవ్యరాశిపై కచ్చితమైన పరిమితులు విధించగలిగాం. సాధారణంగా వీటి ద్రవ్యరాశి పది లక్షల సౌర ద్రవ్యరాశుల కంటే తక్కువగా ఉంటుంది. కొన్ని గెలాక్సీలలో ఇంకా తక్కువ విలువలు ఉండే అవకాశం ఉంది. ఈ గెలాక్సీలలో కచ్చితంగా భారీ కృష్ణబిలాలు ఉండాలని మా డేటా చెప్పడం లేదు. కానీ, మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు మాత్రం మా డేటా పూర్తిగా అనుకూలంగా ఉంది" అని వివరించారు. పెద్ద గెలాక్సీల కేంద్రాలలో సూపర్‌మాసివ్ కృష్ణబిలాలను గుర్తించడం సాధారణమే. కానీ, పాలపుంత చుట్టూ ఉండే మరుగుజ్జు గెలాక్సీలు చాలా కాంతిహీనంగా, వాయువులు లేకుండా, డార్క్ మ్యాటర్‌తో నిండి ఉంటాయి. దీంతో వీటిలో కృష్ణబిలాలను నేరుగా గుర్తించడం అత్యంత కష్టతరం. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం గెలాక్సీలు, కృష్ణబిలాల పరిణామ సిద్ధాంతాలకు, భవిష్యత్ పరిశీలనలకు చాలా ముఖ్యమైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులో ఐఐఏ ప్రతిపాదించిన నేషనల్ లార్జ్ ఆప్టికల్ టెలిస్కోప్ , ఎక్స్‌ట్రీమ్లీ లార్జ్ టెలిస్కోప్ వంటి అత్యాధునిక పరిశీలనా సౌకర్యాలు రాబోతున్నాయి. ఇవి అతి తక్కువ కాంతివంతమైన, చిన్న గెలాక్సీలలోని నక్షత్ర కదలికలను కూడా కచ్చితంగా కొలవగలవు. అలాంటి పరిస్థితుల్లో ఈ అధ్యయనంలో ప్రతిపాదించిన ఏకీకృత సంబంధం ఆ డేటాను విశ్లేషించడానికి ఒక బలమైన ఫ్రేమ్‌వర్క్‌గా ఉపయోగపడుతుందని అరుణ్ మంగళం తెలిపారు.

శస్త్రచికిత్స కారణంగా రాలేకపోతున్నాను

అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త నాదెండ్ల భాస్కరరావు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్ చేసి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తనకు ఇటీవల శస్త్రచికిత్స జరగడం వల్ల తాను కోలుకుంటున్నానని, బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్నానని మనోహర్‌కు వివరించారు. ఈ కారణంగా నాదెండ్ల భాస్కరరావు గారి అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నందుకు తన విచారాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావు గారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. తండ్రిని కోల్పోయిన పుత్రశోకంలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పవన్ కల్యాణ్ ఓదార్చారు. ఈ తీవ్ర విషాదం నుంచి ఆయన, వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలో కీలక నేతలుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన సహచర నేత కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల పవన్ కల్యాణ్ స్పందించిన తీరు ప్రాధాన్యత సంతరించుకుంది.

అమరావతి రాజధానిగా కొత్త మ్యాప్ విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా కొత్త మ్యాప్‌ను విడుదల చేశాయి. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒక రాష్ట్ర రాజధానిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం తెలపడంతో, అమరావతికి తిరుగులేని అధికారిక హోదా దక్కింది. 2024 జూన్ 2 నుండి ఇది అమల్లోకి వచ్చేలా చట్టం చేయడం గమనార్హం. దీంతో గత కొన్నేళ్లుగా సాగుతున్న 'మూడు రాజధానుల' గందరగోళానికి శాశ్వతంగా తెరపడింది. ఏపీ అడ్మినిస్ట్రేటివ్ మ్యాప్‌లో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఈ నూతన జిల్లాల సరిహద్దులతో కూడిన అధికారిక పటాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన రికార్డుల్లో, భారత అధికారిక మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అప్‌డేట్ చేసింది. ఇది దేశవ్యాప్త పరిపాలన అవసరాలకు ప్రామాణికంగా నిలవనుంది.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు.. కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ వస్తున్న మీడియా కథనాలపై కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ వార్తలను 'దురుద్దేశపూర్వకమైనవి, తప్పుదోవ పట్టించేవి'గా అభివర్ణిస్తూ కొట్టిపారేసింది. ధరల పెంపునకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో ఎలాంటి ప్రతిపాదన లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది. ప్రజలలో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే ఇలాంటి వార్తలను ప్రచారం చేస్తున్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. "గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగని ఏకైక దేశం భారత్. అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగినప్పటికీ, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు నిరంతరం చర్యలు తీసుకున్నాయి" అని వివరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగి, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ భారత్‌లో ధరలు స్థిరంగానే ఉన్నాయని గుర్తుచేసింది.

దేశంలో సాధారణంగానే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా

ఇదే సమయంలో దేశంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా సాధారణంగా ఉందని, ఎక్కడా కొరత లేదని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. మరోవైపు అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు నిలిచిపోవడంతో హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 103 డాలర్లు దాటగా, డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ ధర 94 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది.

రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలి

మొదటి పేజీ తరువాయి

మూడు కేటగిరీలుగా ఒప్పంద సంస్థలు:

పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలి. మల్టీనేషనల్, మార్కెట్‌లో పేరు ప్రతిష్ఠలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యమిచ్చి.. ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలి. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్‌లోనూ మంచి ప్రతిభ కనబర్చుతాయనుకునే సంస్థలకు తర్వాత ప్రాధాన్యమివ్వాలి. మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పించాలి. ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేసి.. అక్కడే ఎంప్లాయీల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలి. ప్రతి అంశం సీఎంవో, ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలి. టైర్ 2, టైర్ 3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లలో కొనసాగుతున్న కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి సద్వినియోగం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జైకా నిధులతో చేపట్టనున్న పనులపైనా సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్‌మిశ్రా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్రో పనులకు వేగంగా భూసేకరణ

హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మెట్రో పనులకు సంబంధించి మిగిలిన కొంత భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సీఎం సమీక్షిస్తూ రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలన్నారు. రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వద్దకు మెట్రో విస్తరణ అంశాలపైనా చర్చించారు.

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైంది

మొదటి పేజీ తరువాయి

మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ సోలార్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 6.5 గిగావాట్ల ఇన్‌గాట్-వేఫర్ తయారీ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధిపై తన ప్రభుత్వ దార్శనికతను ఆవిష్కరించారు.

పెట్టుబడులతో పునర్నిర్మాణం

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు రెన్యూ ఎనర్జీ సంస్థ భారీ పెట్టుబడితో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, రాంబిల్లిలో సోలార్ ఫలకాల తయారీ పరిశ్రమ రావడం ద్వారా రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.

గ్రీన్ ఎనర్జీయే లక్ష్యం

రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ రంగంలో రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఒప్పందాలు (ఎంఓయూలు) సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థే రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోందన్నారు. అభివృద్ధికి విద్యుత్ వినియోగం ఒక సూచిక అని, అందుకే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ఆర్టీసీ కూడా 1,050 గ్రీన్ బస్సులను ప్రవేశపెడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని చంద్రబాబు ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏలు) రద్దు చేయడం, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపి 'ట్రూ అప్' ఛార్జీల రూపంలో వసూలు చేశారని విమర్శించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తమ ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణల ఫలాలను ప్రజలకు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

తిరుమలలో భక్తుల రద్దీ.. ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.43 కోట్లు

తిరుపతి: తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగుతోంది. నిన్న మొత్తం 65,354 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అధికారులు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బుధవారం నాడు 25,550 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక శ్రీవారి హుండీ ద్వారా ఒక్కరోజే రూ.4.43 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 5 కంపార్ట్‌మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వివరించారు.

నైతిక విలువలు, మానవీయ కోణం మర్చిపోవద్దు

హైదరాబాద్: 'మీరు సంతకం చేసే ప్రతి ఫైలు వెనుక ఒక సామాన్యుడి ఆశ ఉంటుంది. ఆ ఫైలును కేవలం కాగితంలా చూడకండి.. అది ఒకరి జీవితాన్ని మార్చే శక్తి అని గుర్తుంచుకోండి..'అంటూ కొత్తగా ఎంపికైన గ్రూప్1 అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హితవు పలికారు. మర్రి చెన్నారెడ్డి మానవ నరుల అభివృద్ధి సంస్థలో 6 వారాల పాటు 214 మంది అధికారుల కు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా సేవలో పా టించాల్సిన నైతిక విలువలు, పరిపాలనలో మానవీయ కోణాన్ని మర్చిపోవద్దని దిశానిర్దేశం చేశారు. 'వ్యవస్థలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి కానీ అందులో పనిచేసే వ్యక్తులు చూపే సానుభూతి మాత్రమే మార్పును తెస్తుంది. రైతు ఆశ, విద్యార్థి కల, రోగి ప్రాణం.. ఇవన్నీ మీరు తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటాయి. చట్టాలకు లోబడి ఉంటూనే, మానవీయ కోణంలో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి..'అని చెప్పారు.

ఒత్తిళ్లకు లొంగొద్దు.. :

ఫైళ్లు, సమీక్షల హడావుడిలో పడి సామాన్యుడిని విస్మరించవద్దని, రైతు సాయం, విద్యార్థి స్కాలర్‌షిప్, రోగి ఆరోగ్యం మీ కలంపైనే ఆధారపడి ఉంటాయనే విషయం గుర్తుంచుకోవాలని భట్టి అన్నారు. అధికారులు ఒత్తిళ్లకు లొంగకుండా నైతిక విలువలతో పనిచేసినప్పుడే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న సమ్మిళిత వృద్ధిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ట మీ నడవడిక పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు.

అవి నరకాలు కావు... మానవాళికి మహోన్నత దేశాలు...

మొదటి పేజీ తరువాయి

అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ షేర్ చేసిన లేఖను ట్రంప్ రీపోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్ నాగరికత కు పుట్టినిల్లు అంటూ హైదరాబాద్‌లోని ఇరాన్ ఎంబసీ పోస్టు పెట్టింది. "ఆసియా దేశాల నుంచి మహిళలు తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి బిడ్డకు జన్మనిస్తారు. ఇక్కడ ఉన్న చట్టాలేమో ఆ బిడ్డకు వెంటనే అమెరికా సిటిజన్‌షిప్ ఇస్తాయి. ఆ తర్వాత వారు తమ కుటుంబసభ్యులందరినీ చైనా, భారత్ లేదా మరేదైనా నరకం నుంచి ఇక్కడికి తీసుకొస్తారు" అంటూ జన్మతః పౌరసత్వం పై మైఖెల్ షేర్ చేసిన ఒక లేఖను ట్రంప్ రీపోస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ఇరాన్ కౌంటర్ ఇస్తూ.. "భారత్, చైనాలు మహోన్నత నాగరికతలకు పుట్టినిళ్లు. ఇరాన్ నాగరికతను నాశనం చేస్తామని ఒక యుద్ధ నేరస్థుడైన అధ్యక్షుడు చెప్పడమే అసలైన నరకం" అని విమర్శించింది. ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని గతంలో ట్రంప్ హెచ్చరికలు చేసిన తెలిసిందే. ఆ బెదిరింపులను ఉద్దేశించే తాజా స్పందన వచ్చింది. భారత, చైనా నాగరికతలు ప్రపంచంలోనే పురాతన, సజీవ నాగరికతలు. 4వేల ఏళ్లనాటి చరిత్ర, సంస్కృతి ఈ దేశాల సొంతం. ఈజిప్టు, మెసొపొటేమియా వంటి నాగరికతలు అంతమైనా భారత్, చైనా నాగరికతలు సింధు, హొయాంగ్ హో నది (యల్లో రివర్) ఒడ్డున విస్తరించాయి. ఈ రెండూ వేర్వేరు భౌగోళిక పరిస్థితుల్లో విలసిల్లినా.. ఆసియా చరిత్రపై బలమైన ప్రభావాన్ని చూపించాయి. ఇప్పుడు ఈ రెండు దేశాలు బలమైన ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్నాయి. అలాగే ఇరాన్ నాగరికత (పర్షియా) కూడా పురాతనమైనదే. అదే అమెరికా (ఖూనా) విషయానికొస్తే.. 1776లో ఏర్పడింది. అంటే దాని చరిత్ర పట్టుమని 250 ఏళ్లే.

ఆ జలసంధిలో.. ఒక్కచోటే 124 నౌకల శకలాలు

మొదటి పేజీ తరువాయి

124 నౌకల శకలాలను పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిల్లో అత్యంత పురాతన ఓడల నుంచి ఆధునిక నౌకల శకలాలు వరకు ఉన్నాయని శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో వెల్లడించారు. స్పెయిన్‌కు చెందిన కొందరు పురావస్తు శాస్త్రవేత్తలు 2020-2023 మధ్య సర్వే చేశారు. నీటి అడుగున ఉన్న పురావస్తు ప్రాంతాలకు వెళ్లారు. ఈ క్రమంలోనే జిబ్రాల్టర్ జలసంధిలోని 29 స్క్వేర్‌మైల్ బే వద్ద 124 నౌకల శకలాలను గుర్తించారు. ఇందులో అతిపురాతన ఫ్యూనిక్ నాగరికత, రోమన్, మధ్యయుగం నాటి నౌకల శకలాలు కూడా ఉన్నట్లు శాస్త్రవేత్తలు తమ రీసెర్చ్ పేపర్‌లో పేర్కొన్నారు. ఇందులో ఒకటి 5వ శతాబ్దం నాటి నౌక అని గుర్తించారు. అప్పట్లో ఆ నౌకలో స్పెయిన్‌లో ఉత్పత్తి చేసిన చేపల సాస్‌ను రవాణా చేసి ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో ఇటలీ నౌక ఉపయోగించిన ఓ సబ్‌మెరైన్ శకలాన్ని కూడా ఈ ప్రాంతంలోనే గుర్తించారు. ఈ బృందం నీటి లోపల కేవలం 10 మీటర్ల లోతు వరకే అధ్యయనం చేసిందట. ఈ ప్రాంతం మొత్తం లోతు దాదాపు 400 మీటర్లు ఉంటుందని, ఇంకా లోపలికి వెళ్తే మరిన్ని ఆసక్తికర విషయాలు బయటపడొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఏంటీ జలసంధి.. హర్మూజ్ మాదిరిగానే 'జిబ్రాల్టర్' కూడా సన్నని పొడవైన జలసంధి. దాదాపు 36 మైళ్ల పొడవుండే ఈ జలమార్గం అట్లాంటిక్ మహా సముద్రం, మధ్యధరా సముద్రాన్ని కలుపుతుంది. ఈ జలసంధి ఓ ప్రాంతం వద్ద కేవలం 8 మైళ్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. అంతర్జాతీయ సరకు రవాణాలో ఇది కూడా ఓ ప్రధాన జలమార్గం. రోజుకు సగటున 300 నౌకలు జిబ్రాల్టర్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి.

రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేసింది

హైదరాబాద్: ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని, దాని ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెం

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

-సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్

-బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వానరాశి వెంకటేష్

నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి గడ్డం వెంకటయ్య, వెంకటమ్మ కుమారుడు గడ్డం శివ కుమార్ యాదవ్, అఖిల వివాహం జగబోయిన్ పల్లి గెట్ ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.వివాహానికి హాజరైన సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వానరాశి వెంకటేష్,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్, నాయకులు శివ విజయ్ కుమార్,రవికుమార్,పెంటయ్యా గౌడ్,సంపత్ కుమార్, శేఖర్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అసమాన ప్రజ్ఞావంతుడు విలియం షేక్స్ పియర్

'విజ్ఞాన్' లో షేక్స్ పియర్ జయంతి

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: విలియం షేక్స్ పియర్ ఆంగ్లభాషా సాహిత్యంలో ప్రపంచంలోనే అత్యుత్తమస్థానం కైవసం చేసుకున్నారని, మానవ స్వభావం పై తనకున్న లోతైన అవగాహన, ఆంగ్లభాషా ప్రావీణ్యత, అద్వితీయరచనాశైలి శతాబ్దాలుగా ఆయనను విశ్వ సాహితీ యవనిక పై ముందు వరసలో నిలిపిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. స్థానిక 'విజ్ఞాన్' విద్యాసంస్థలో ఏప్రిల్ 23 , గురువారం నిర్వహించిన షేక్స్ పియర్ జయంత్యోత్సవాల ముగింపు సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సాహితీరంగానికి షేక్స్ పియర్ చేసిన సేవలు అమూల్యం మరియు అజరామరమని, కొత్త పదాలు, పదబంధాలతో ఆయన ఆంగ్లభాషను పరిపుష్టం, సుసంపన్నం చేసారని తెలిపారు. షేక్స్ పియర్ రచనల్లో శైలి, నాటకీయత, సౌందర్యం, భావోద్వేగాలు, అంశాలు సార్వజనీనమని, కాలాతీతమైనవని పేర్కొన్నారు. ఆయన రచనల్లో ఇతివృత్తాలు భిన్నసంస్కృతులకు, భౌగోళిక నేపథ్యాలకు అతీతంగా ఉంటాయని వివరిస్తూ తన రచనలతో విశ్వ మానవుడిగా భాసిల్లుతున్న షేక్స్ పియర్ కీర్తి ఆచంద్రతారార్కం నిలిచిఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ షేక్స్ పియర్ రచనల్లో మానవ భావోద్వేగాలైన ప్రేమ, అసూయ, ద్వేషం, ద్రోహం, కరుణ, అధికారమదం, హాస్యం అత్యంత సహజంగా కనిపిస్తాయని, ' మాక్ బెత్ ', ' హేమ్లెట్ ', 'ఒథెల్లో ' లాంటి పాత్రలు దీనికి నిదర్శనమని తెలుపుతూ ఆయన తీసుకునే ఇతివృత్తాలు, సంఘటనలు, పాత్రలు మనచుట్టే కనిపిస్తాయని, అవి మనతో సంభాషిస్తున్నట్టే ఉంటుందని పేర్కొన్నారు. ' ది మర్చంట్ ఆఫ్ వెనిస్ ' చదువుతుంటే నాలుగు వందల ఏళ్ల క్రితమే నవరసాలు పండించిన ఆయన మేధోసంపత్తికి ఆశ్చర్యంకలగక మానదని, 'ఎ మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీమ్ ' ,' ట్వల్ ఫ్త్ నైట్' మరియు ' హేన్రీ వి ' రచనల్లో కుటిల రాజనీతి, అధికారదాహం, నునిశిత ఉద్వేగాలు నేటికినీ సజీవంగా వున్నాయని అన్నారు. ఆయన విషాదాంత రచనలు హృదయాలను ద్రవింపజేస్తాయని, ' ది సెవెన్ ఏజెస్ ఆఫ్ మాన్ ' అనే కవితలో మానవ జీవితంలో ఏడు దశలను ఎంతో హృద్యంగా, శాస్త్రీయంగా చిత్రీకరించిన తీరు అనన్య సామాన్యమని పేర్కొన్నారు. భాష మరియు కథనం ద్వారా మానవ ప్రవర్తనాశాస్త్రాన్ని విశ్లేశించిన గొప్ప మనోవైజ్ఞానికుడు షేక్స్ పియర్ ఒక కాలానికి, ప్రాంతానికి, భాషకు పరిమితం కాదని, ఆయన తన రచనలు, కవితలతో విశ్వం ఉన్నంతవరకూ సజీవంగా వుంటూ తన రచనల్లోని సాహితీ సౌరభాలను సర్వత్రా వ్యాప్తిచేస్తూనే ఉంటారని సంతోష్ కుమార్ పేర్కొంటూ యువకవులు, రచయితలకు షేక్స్ పియర్ ఒక విశ్వవిద్యాలయమని కొనియాడారు.

స్వాతంత్ర్య సమరయోధులు చావా సంగయ్య కి ఘన నివాళి

- వివిధ రాజకీయ పార్టీల నేతల సంతాపం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం మూటపురం గ్రామానికి చెందిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన మహోన్నత వ్యక్తి, చావా సంగయ్య (104) తుదిశ్వాస విడవడం పట్ల వివిధ రాజకీయ పార్టీల నేతలు సందర్శించి నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్, గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శతాధిక వయస్సులో ఆయన మరణం మా ప్రాంతానికి తీరని లోటు. రెండు నెలల క్రితం వారి భార్య శేషమ్మ మరణించడం జరిగింది. వారికి ముగ్గురు కొడుకులు, ఇద్దరు బిడ్డలు ఉన్నారు. మూటపురం గ్రామంలో నిర్వహించిన అంతిమ యాత్రలో గ్రామ పెద్దలు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104 ఏళ్ల సుదీర్ఘ జీవితంలో ఆయన కడవరకు పాటించిన క్రమశిక్షణ, నిరాడంబరత అందరికీ ఆదర్శప్రాయం. నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఆయన అందించిన సేవలు, పడ్డ కష్టాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.గ్రామ పెద్దలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బిక్కసాని రామ్మోహన్ , దేవవరపు నరసింహారావు, గ్రామ వార్డు సభ్యులు కట్టా అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లినేని వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లం పుల్లయ్య , ఏలూరు రంగారావు, చావా కోటేశ్వరరావు, ఏలూరు కోటేశ్వరావు, చావా రమేష్, ఇంటూరి అశోక్, మందుల లక్ష్మయ్య, బెల్లం కృష్ణమూర్తి, భాగం శ్రీనివాసరావు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

: జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి

- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

- సమాజ అభివృద్ధికి భగీరథ మహర్షి చూపిన మార్గం ఆదర్శం

- బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో పుస్తక ప్రదర్శన

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా లైబ్రరీ విభాగం లో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బానోత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల గ్రంథాలయంలో ఇరవై ఒక్క వేల పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. పుస్తకపఠనం అలవాటు ఉద్యోగ సాధనకు ఉపయోగ పడుతుందని మానసిక పరిపూర్ణత సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ విభాగ అధిపతి మల్లేశం చిత్తనూరు, వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు రమాదేవి, సావిత్రి, ప్రవీణ్, రవి శంకర్, రామ కుమార్ స్వామి, చేకూరి రమేష్, బొంద్యాలు, రామారావు, శ్రీనివాసరావు, కవిత, సూర్యలక్ష్మి, గాయత్రి, సింధు, పేరెల్లి శ్రీను, అశోక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు

బీసీ రాజ్యాధికార సమితి సీఈవో పోశాల సరస్వతి.

ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 23:ఇబ్రహీంపట్నం డిపో కార్మికుల సమ్మెలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె సంపూర్ణమతతో తెలియజేస్తున్నామని బిసి రాజ్యాధికార సమితి సీఈవో పోశాల్ సరస్వతి అన్నారు. తన మహిళా బృందంతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ కార్మికులకు డిపో వద్ద సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికులు తిలక పాత్ర పోషించారని రాష్ట్ర సాధనకు కారణమయ్యారని ఆమె గుర్తు చేశారు. అటువంటి కీలకపాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఉచిత బస్సు పథకం 100 శాతం విజయవంత కావడానికి ఆర్టీసీ కార్మికులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కారణమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టిసి కార్మికులకు ఇచిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ నీ ప్రభుత్వం లో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,2017 తర్వాత పెండింగ్ లో ఉన్న పీ ఆర్ సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు,జిల్లా ఇంచార్జి లు,నాయకులు పుణ్యమ్మ, సునీత, ఓరుగంటి కృష్ణ, యాదయ్య, అంజయ్య, పండాల శ్రీనివాస్, శశాంక గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల భాస్కరరావుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాళి

హైదరాబాద్, ఏలూరు, నేటి శుభోదయ ::: అనారోగ్యంతో హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని నాదెండ్ల నివాసానికి చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, భాస్కరరావు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

సంఘ సేవకుడు "కొండయ్య " కు సన్మానం

మధిర, నేటి శుభోదయ ::: ప్లాస్టిక్ నివారణ, వస్త్రసంచుల పంపిణి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి ఇతరులచే మొక్కలు నాటాలి, వాటిని పెంచాలి అనే ప్రచారం చేస్తున్న మధిర ఆశమిత్ర సంఘ సేవకుడు లంకా కొండయ్యకు బుధవారం సాయంత్రం షేర్ ఎన్ జీ వో డైరెక్టర్ గాదె గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణాపురం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే) సందర్భంగా ప్రముఖులు భరత్ విద్యాసంస్థ ల అధినేత శీలం వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాములు నాయక్, సర్పంచ్ భూక్యా నాగేశ్వరావు, ఉప సర్పంచ్ నరసింహరావు, షేర్ ఎన్ జి ఒ డైరెక్టర్ గోపాల్ రెడ్డి చేతులు మీదుగా ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని స్ఫూర్తి గా తీసుకొని రోడ్లు మీద ప్లాస్టిక్ ను గోనె సంచులలో సేకరించి మున్సిపాలిటీ వారికీ అందజేయటం మొదలగు కార్యక్రమంలు స్వచ్ఛందంగా నిర్వహిస్తూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ మధిర కార్యక్రమం ప్రజల్లో అవగాహన పరచటం హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన, ఎయిడ్స్ బాధితులకు సహాయం చేపించటం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా సన్మానం ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివారం ఫిష్ మార్కెట్ నందు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మందలపు వెంకట నారాయణకు వస్త్ర సంచులు పంపిణి చేశారు.

కల్వర్టు నిర్మాణానికి తొలి అడుగు

- పరిశీలించిన 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డులోని శ్రీరామ్ నగర్ కాలనీ ప్రధాన దారిలో ఉన్న ఎదులాపురం చెరువు అలుగు కాల్వపై నిర్మించనున్న కల్వర్టుకు మున్సిపల్ అధికారులు గురువారం మార్కింగ్ చేశారు. దీంతో దీర్ఘకాల సమస్యకు తెరపడి, కల్వర్టు నిర్మాణానికి తొలి అడుగు పడింది.ఈ మార్కింగ్ ఏర్పాటును 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు పరిశీలించారు. కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయం

వైరా, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి, మధిర ఎ.ఎం.సి చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి , శ్రీనిధి స్కూల్ అధినేత సర్పంచ్ బి అంజన బాబు అన్నారు. బుధవారం టివిఎం పాఠశాలలో శ్రీకృష్ణ సూర్య ట్రస్ట్ వ్యవస్థాపకులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మధిర, ఎర్రుపాలెం వైరా మండలాల్లో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వైరా మండలానికి చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను బండారు సరిత , ధనలక్ష్మి , బి .రామ్ , దయాకర్ , జి .అనిత అమరం లను ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయలకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను సన్మానం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా విద్యాశాఖ తరఫున ఈ కార్యక్రమం చేపట్టిన శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎంఈఓ మురళీమోహన్ ఎస్టిఎఫ్ జిల్లా నాయకులు కోటారెడ్డి, పెనుగొండ ఉపేంద్ర రావు పిఆర్ టియు మండల మండల బాధ్యులు వెలిశెట్టి నరసింహారావు, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య శ్రీహరి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలి

బోనకల్ గ్రామ నర్సరీని సందర్శించిన డిఆర్డీఏ పీడీ శ్రీరామ్

బోనకల్, ఏప్రిల్ 23:ఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ బోనకల్ గ్రామంలోని నర్సరీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న వివిధ రకాల మొక్కల పెంపకం, నీటి సరఫరా, శుభ్రత తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి మొక్కను సమర్థవంతంగా సంరక్షించి, గ్రామాల హరితాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. మొక్కలను గ్రామ ప్రజలకు పంపిణీ చేసి, ప్రతి ఇంటా చెట్లు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.డిఆర్డీఏ పీడీ శ్రీరామ్‌కు ఘన సన్మానంఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్‌ను ఏ పీ డి రామకృష్ణ ను బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండలు ఘనంగా సన్మానించారు.గ్రామ నర్సరీ సందర్శనకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. గ్రామ అభివృద్ధి, హరిత కార్యక్రమాలపై ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో... బోనకల్ మండల ఎంపీడీవో రమాదేవి, బోనకల్ గ్రామం సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోళ్ల రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- లింగాల కమల్ రాజు

బోనకల్, ఏప్రిల్ 23: పి.సి. ఘోష్ కమిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టులాంటిదని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్ రాజు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ, మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ మరియు మాజీ మంత్రి హరీశ్ రావు ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం గోబెల్స్ ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు తీర్పు సరైన సమాధానం ఇచ్చిందన్నారు. అబద్ధాల ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. కెసీఆర్‌పై అవినీతి ఆరోపణలు చేయడం అంటే సూర్యుడిపై ఉమ్ము వేయడమేనని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయినిగా నిలిచిందని, అందువల్లే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు దాని మరమ్మతులకు సిద్ధమవుతోందని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల ప్రచారం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు బానోత్ కొండ, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, గుండపునేని సుధాకర్ రావు, రమేష్, రవి ప్రసాద్ ,నరసింహరావు, హుసేన్, గంగుల పుల్లయ్య, మారుతి నరసింహారావు, చిట్టూరి ప్రసాదు, షేక్ నాగుల్ మీరా, మరిదు శేషు, బానోతు మురళి, అంతటి ఆది, మరిదు శివ, యార్లగడ్డ శ్రీను, లావుడియా, గోపి, టైగర్, మల్లెల యాలాద్రి , అంతటి గోపి, అశోక్, నిమ్మగడ్డ సైదులు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ అభివృద్ధి కార్యక్రమాలపై సంతోషం వ్యక్తం చేసిన డిఆర్డీఏ పీడీ శ్రీరామ్

బోనకల్, ఏప్రిల్ 23:బోనకల్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో చిత్రాలను పరిశీలించిన ఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ ఆనందం వ్యక్తం చేశారు.గ్రామంలో అమలు చేసిన పలు అభివృద్ధి పనులు, హరిత కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు తదితర అంశాలను ఫోటోల ద్వారా పరిశీలించిన ఆయన, గ్రామ పంచాయతీ చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. గ్రామ అభివృద్ధి దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ప్రశంసనీయమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, పంచాయతీ పాలకవర్గాన్ని మరియు అధికారులను అభినందిస్తూ.. అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో... బోనకల్ మండల ఎంపీడీవో రమాదేవి, బోనకల్ గ్రామం సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోళ్ల రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

- 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి

- ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం

క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం

- కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి

ఖమ్మం, నేటి శుభోదయ ::: "ప్రభుత్వం అంటే ప్రజల కోసం ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.

- అధికారులంతా ఒకే చోట

ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు, ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

- రాయిగూడెం, సుబ్లేడుల్లో తొలి అడుగు

ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు."తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

కర్మకు కళ్లుంటాయి - మంజుల పత్తిపాటి

మన అడుగులు వేసే దారిలో
మన కర్మలే మన నీడలా
నడుస్తాయి... గుర్తుంచుకో..!
మాటలకంటే చేతలతో మన కథలు
రాయబడతాయి...గుర్తుంచుకో..!

ఎవరికి హాని కలిగించకుండా
ఒక చిన్న మంచి సాయము చేయి
నీ కర్మ ఫలము మంచి ఫలితాలను
ఇస్తుంది..!
అన్యాయంగా అక్రమ ధారుల్లో
కూడబెట్టిన పైకం నీతో రాదు సరికదా...
నీ కర్మ ఫలము నీ చిట్టా తయారు చేసి
భగవంతుడా ఎందుకు ఈ జన్మ అనే విధంగా
సమస్త రోగాలు నొప్పులను బహుమతి
గా ఇస్తుంది..!

చిన్న మొక్క నాటితే చెట్టె నీడను ఇచ్చినట్టు
నీ నుండి చిన్న మంచితనం చినుకై పడితే
పచ్చని జీవితం నీ స్వంతం
అవుతుంది..!

ఒక చిన్న తప్పు నీ నుండి
మొదలయితే
వడ్డీ చక్రవడ్డి తో కలిపి కర్మ నీకు
చెడు రూపంలో
అప్పజెప్పుతుంది..!
కర్మ అద్దం లాంటిది
మన మంచి చెడు చూపిస్తుంది...!
కాబట్టి ఓ మనిషి
పైసా అధికార దాహంతో
పక్కవాడిని తొక్కేయకు...
ఎందుకంటే
నేటి కర్మే... రేపటి నీ విధి
అవుతుంది..!

రచన మంజుల పత్తిపాటి(కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

స్వర్గీయ కమర్తపు బతకమ్మ కి ఆకుల గాంధీ తదితర ప్రముఖుల నివాళి

ఖమ్మం, నేటి శుభోదయ ::: కమర్తపు బతకమ్మ దశదిన కర్మకాండను గురువారం ఖమ్మంలోని ఒయాసిస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, డాక్టర్ కూరపాటి ప్రదీప్, నల్లమల వెంకటేశ్వర్లు, ఎన్ ఆర్ ఐ మాజీ ప్రెసిడెంట్ మేదరమెట్ల స్వరూప రాణి, సరస్వతి తదితరులు హాజరై స్వర్గీయ బతకమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి, పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆకుల గాంధీ, కూరపాటి ప్రదీప్, వెంకటేశ్వర్లు, స్వరూప రాణి తదితరులు దివంగత బతకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

దుద్దేడలో ఘనంగా శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : దుద్దేడ గ్రామంలో గోపికృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు, గురువారం రోజు ఆలయంలో అమ్మవారి కల్యాణ మహోత్సవం నిర్వహించి అమ్మవారికి భక్తులు అమ్మవారికి వడిబియ్యం బోనాలు సమర్పించారు, యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ చౌడాలమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, శ్రీ చౌడాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, గొల్ల కుల పెద్ద జక్కుల కొమురయ్య, మరియు యాదవ సంఘం నాయకులు భక్తులు, మహిళలు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బోనకల్‌లో వివాహ వేడుకలకు హాజరైన ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ



బోనకల్, ఏప్రిల్ 23:బోనకల్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మంద నాగరాజు – రాణిల కుమారుడు చందు – సుమతీల వివాహ వేడుకలలో మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ వారు జ్యోతి ఉపసర్పంచ్ కొండ స్థానిక ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మంద కృష్ణ మాదిగ, అతిథులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

మధిర, నేటి శుభోదయ ::: ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, పలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులు సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవికుమార్, నాయకులు యగంళ ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం మధిర ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపిద్దని రెండు సంవత్సరాల నుంచి ఆర్టీసీ కార్మికులు ఎదురుచూస్తున్న పరిష్కారం చూపుకోవటంతో కార్మికులు ఆందోళన బాటకు దారి తీసింది వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సకల ఉద్యోగులు మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికులతో చర్చించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల ఉద్యోగుల నమ్మకం తగ్గిందని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరించిన తీరు ఆ ప్రభుత్వానికి ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేకుండా ఆర్టీసీ నడిపించే ప్రయత్నం సరి అయింది కాదని వారు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి ఆర్టీసీ సౌకర్యం ప్రజలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకొని ఇప్పటికే అనేక రంగాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటకు సమాయుత్వం అవుతున్నారని వారు అన్నారు.

స్వర్గీయ కమర్తపు బతకమ్మ కి ఉపసర్పంచ్ శ్రీను నాయక్ తదితర ప్రముఖుల నివాళి

ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్పొరేటర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కమర్తపు మురళి తల్లి స్వర్గీయ కమర్తపు బతకమ్మ పెద్దకర్మ కార్యక్రమాన్ని గురువారం ఖమ్మంలోని ఒయాసిస్‌లో నిర్వహించారు. ఈ దశదిన కర్మకాండలో మండల సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామ ఉప సర్పంచ్ శ్రీను నాయక్, నాయకులు బానోతు రమేష్, మాలోత్ ప్రసాదరావు ఫీల్డ్ అస్టెంట్ , భూక్యా సర్దార్ లాల్, బానోత్ కృష్ణ, 5వార్డు నెంబర్ వాంకుడోతు శివలాల్, 3 వార్డు మెంబెర్ అజిమిరా వెంకయ్య తదితరులు హాజరై స్వర్గీయ బతకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం పలువురు ప్రముఖులు దివంగత బతకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేసిన సీపీ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 23 నేటి శుభోదయ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వారిని సస్పెండ్ చేస్తూ గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా రవి కుమార్ పనిచేస్తున్నారు మరియు ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం సి.ఏ.ఆర్ విభాగంలో అటాచ్‌మెంట్‌లో ఉన్నారు. వీరిద్దరిపై గత కొంతకాలంగా వివిధ అంశాల్లో ఆరోపణలు వచ్చినట్లు సమాచారం.ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారులతో సీపీ సమగ్ర విచారణ జరిపించారు. విచారణలో వారిపై వచ్చిన ఆరోపణలు ప్రాథమికంగా ధృవీకరించబడటంతో, శాఖాపరమైన క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు గాను వారిని సస్పెండ్ చేస్తూ కఠిన నిర్ణయం తీసుకున్నారు.?శాఖలో అవినీతికి లేదా అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని, విధి నిర్వహణలో పారదర్శకత ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ సడన్ సస్పెన్షన్ ఉత్తర్వులతో ఉమ్మడి జిల్లాలోని పోలీస్ వర్గాల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది.

బోనకల్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు మందకృష్ణ మాదిగ ఘన సన్మానం

బోనకల్, ఏప్రిల్ 23:బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు.గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన సర్పంచ్ ఉప సర్పంచ్ దంపతులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలో వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గుండపునేని సుధాకర్ రావు , తెల్లాకుల రజిని, అశోక్, కొండ , గ్రామ పెద్దలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో హాస్టల్ ప్రారంభం-కాలేజీ కరపత్రాలు ఆవిష్కరణ

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి.

ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం,కాలేజీ సిబ్బంది శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు తో కలిసి అత్యుత్తమ మార్కులు సాధించిన కాలేజీ కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.... ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరంలో హాస్టల్ ప్రారంభిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలేజీ లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే కాకుండా విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధను చూపుతున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాలో ఏన్కూర్ కాలేజీ అత్యుత్తమైన ఫలితాలు సాధించిందని, కాలేజీ అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిషోర్, శివ, నవీన్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షిని స్మరించుకోవడం మనందరి బాధ్యత

భగీరథ మహర్షి అందరికీ ఆదర్శం.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,ఏప్రిల్23నేటి శుభోదయ :కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీభగీరథ మహర్షి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కొనియాడారు.గురువారం సగర కుల గురువు భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర ఉప్పర సంఘం నాయకులు బల్గూరి శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో మైలార్ దేవులపల్లి డివిజన్ లోని శివాజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలన్నారు.భగీరథుడి వారసులైన ఉప్పర కులానికి చెందిన వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు మంజూరు చేయనున్నట్టు చెప్పారు.పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించడానికి దివి నుంచి గంగను భూమిపైకి వచ్చేలా చేశారని భగీరథ మహర్షిని కొనియాడారు.ఈ సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం,ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం.లక్ష్యం పట్ల అంకితభావం,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని, భగీరథుని జీవితం యువతకు గొప్ప సందేశమని తెలిపారు.ఎవరైనా కష్ట పట్టుదలతో అనుకున్నది సాధిస్తే..వారిని భగీరథునితో పోలుస్తారన్నారు.సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శ ప్రాయుడయ్యారని కొనియాడారు.

వాకిడి శ్రీహరి లలితమ్మకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక. పాడి పరిశ్రమల అభివృద్ధి. మత్య. క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిడి శ్రీహరి ముదిరాజ్ శ్రీమతి లలితమ్మ గార్లకు 26 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ వాకిడి శ్రీహరి లలితమ్మ గారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఇంకా మంచి మంచి పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ తరుపున కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా కేఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి 70 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాసరెడ్డి.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరామ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. గ్రామపంచాయతీ 7 వ వార్డు సభ్యులు వత్తుల శాలిని సన్నీ కుమార్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. ఒగ్గు శంకర్ .ఏపూరి సాయిలు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్.13వ వార్డు ఇన్చార్జ్ అనిల్ నాయక్.14 వ వార్డు ఇంచార్జ్ పుట్ల గారి చందు. సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్. పార్టీ సీనియర్ నాయకులు మోతే యాదయ్య. ఏపూరి రాజు. ఏపూరి నరసింహ. సురేష్ నాయక్. మనుపాటి బాలయ్య. మోలగాషి అంజయ్య. తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం గ్రామానికి చెందిన మానుపాటి బాలయ్యకి 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి తమ సహాయ నిధి నుంచి పేదల ఆరోగ్యం మెరుగుపడాలని వారికి సహాయ సహకారాలు చేయడం చాలా గర్వించదగిన విషయమని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాసరెడ్డి.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరామ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. గ్రామపంచాయతీ 7 వ వార్డు సభ్యులు వత్తుల శాలిని సన్నీ కుమార్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. ఒగ్గు శంకర్ .ఏపూరి సాయిలు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్.13వ వార్డు ఇన్చార్జ్ అనిల్ నాయక్.14 వ వార్డు ఇంచార్జ్ పుట్ల గారి చందు. సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్. పార్టీ సీనియర్ నాయకులు మోతే యాదయ్య. ఏపూరి రాజు. ఏపూరి నరసింహ. సురేష్ నాయక్. మనుపాటి బాలయ్య. మోలగాషి అంజయ్య. తదితరులు పాల్గొన్నారు.

44 వ డివిజన్ లో ప్రతి ఇంటికి మిషన్ భగీరీధ త్రాగునీరు

: కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో ప్రతి ఇంటికి మిషన్ భగీరీధ త్రాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో పాటు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ సహకారంతో 44 వ డివిజన్ లో లెనిన్ నగర్ లోనీ పాత ఎం ఎల్ పార్టీ ఆఫీసు ఏరియాలో,శ్రీదేవి అపార్ట్మెంట్ ఏరియా లో మిషన్ భగీరథ మంచినీటి పంపు కనెక్షన్ ఇవ్వడం జరిగింది. స్థానిక ప్రజలు ఈ మిషన్ భగీరథ కొత్త మంచినీటి పంపు కనెక్షన్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసి తుమ్మల నాగేశ్వరరావు కి, డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ నగర కార్యదర్శి డి. వెంకట్రావు నాయక్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మెపై ముఖ్యమంత్రి స్పందించాలి

: గజ్వేల్ సీపీఐ నాయకులు

గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్సు డిపో ముందు ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషించారని వారు గుర్తు చేశారు. కార్మికులను చర్చలకు పిలవకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని, గతంలో కార్మికులతో ఘర్షణ పడ్డ ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని హెచ్చరించారు. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, నియోజకవర్గ ఇన్చార్జి శివలింగ కృష్ణ, పార్టీ నాయకులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు
మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదానం

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు.నాదర్ గుల్ మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం.. మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో చేశారు. అంతకుముందు పూజ క్రతువు నిర్వహించారు. ప్రజా సేవలో నిండునూరేళ్లు ఉండేలా దేవుడి ఆశీస్సులు కిచ్చెన్నగారిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సహా స్థానిక కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్(బి)లో మిన్నంటిన సంక్షేమ వారోత్సవాలు

మాతృమూర్తులకు పాదపూజతో భావోద్వేగ క్షణాలు
ప్రతిభావంతులకు ఘన సన్మానం, సహపంక్తి భోజనాలతో సమానత్వ సందేశం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్సవాలు" నాలుగో రోజు కార్యక్రమాలు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) లో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మికత, సంస్కారం, సమానత్వం, విద్యా ప్రోత్సాహం ఇలా ఆల్ రౌండ్ గా నిలిచిన ఈ కార్యక్రమాలు తల్లిదండ్రులు, విద్యార్థులను భావోద్వేగానికి గురిచేశాయి.వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ప్రతి ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమనే సందేశాన్ని చాటి చెబుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. తాంబూలంలో పాదాలను ఉంచి పవిత్ర జలంతో కడిగి, పూలతో అలంకరించి, నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్న విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఆనందభాష్పాలు పెట్టారు. ప్రాంగణం ఒక్కసారిగా భావోద్వేగ వాతావరణంగా మారింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వినయం, కృతజ్ఞత, కుటుంబ విలువలు, సంస్కారం మరింత బలపడినట్లు పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, క్రీడలు, వక్తృత్వం తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముగ్గురు బెస్ట్ స్టూడెంట్స్‌కు వారి తల్లిదండ్రులకు శాలువాలతో ఘన సన్మానం చేసి, షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఘట్టం హాజరైన విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. "మేమూ కష్టపడి చదివి తదుపరి సారి పురస్కారాలు అందుకుంటాం" అంటూ పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హాస్టళ్లలో అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా వసతులు, మెనూ, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలపై తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు "మేము క్రమశిక్షణతో ఉంటాము, మంచి పౌరులుగా ఎదుగుతాము, తల్లిదండ్రులకు గౌరవం ఇస్తాము, విలువలను పాటిస్తాము అంటూ ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది అందరూ కలిసి ఒకే చోట సహపంక్తి భోజనాలు చేశారు. ఈ దృశ్యం సమానత్వానికి ప్రతీకగా నిలిచింది. హాస్టల్ ఒకే కుటుంబమనే భావనను మరింత బలపరిచింది. ఈ సందర్భంగా తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంక్షేమ శాఖ చేస్తున్న కృషికి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి వర్యులు, మంత్రుల ఫోటోలు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

బోనకల్, ఏప్రిల్ 23:మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు లింగాల కమల్ రాజు బోనకల్ మండల కేంద్రంలో జరిగిన పలు శుభకార్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మంద నాగరాజు, మరియు కుమార్ ఇంటి వద్ద జరుగుతున్న వివాహ వేడుకలు తదితర శుభకార్యాలకు హాజరైన లింగాల కమల్ రాజు కుటుంబ సభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులను ఆశీర్వదిస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో... ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, నాయకులు తేలూరి రమేష్, పార ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా, మరియు ఉప్పర శ్రీను, మారుతి నరసింహారావు, చిట్టూరి ప్రసాద్, అంతటి ఆదినారాయణ, అంతోటి రవి ప్రసాద్, గంగుల పుల్లయ్య, మంద నాగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డికి ఘన నివాళులు అర్పించిన శ్రీరాములు అందెల

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ బడంగ్ పేట్ గ్రామ వాస్తవ్యులు బిజెపి క్లస్టర్ 1 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి దశదినకర్మలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు నివాళులు అర్పించారు.

శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ లో
"త్రివేణి" విద్యార్థుల విజయ దుందుభి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి చెందిన కనిష్క, షోహత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులలో ఎప్పుడు ముందుంటారని , మా విద్యార్థులు ర్యాంకర్లే కాదు సుగుణాల బ్యాంకర్లు అని కొనియాడారు. ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ఈనెల 29వ తారీకున, మాదాపూర్ హైదరాబాద్ లో శిల్ప కళావేదిక నందు సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ఈ ర్యాంకుల సాధనకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, మరియూ యాజమాన్యాన్ని కొనియాడారు.ఇట్టి సమావేశంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయ బృందం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దమ్మపేటలో బి ఆర్ ఎస్ సంబరాలు హైకోర్ట్ తీర్పుకు స్వాగతం

దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో బి ఆర్ ఎస్ నాయకులు దమ్మపేటలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారికి నియోజకవర్గ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు, మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడానికి రాజకీయ ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు బయటపడ్డాయని, ధర్మం గెలిచిందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువులాంటిదని, దాన్నినిరుపయోగంగా ఉంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరిపాలనలో విఫలమైతే రాజీనామా చేయాలని సూచించారు. రాజ్యాంగం, చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని న్యాయవ్యవస్థ వదిలిపెట్టదని అన్నారు.ఆర్ టీ సి కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.మరో రెండేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి వస్తుందని, ప్రజలు కాంగ్రెస్‌పై అసంతృప్తితో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దొడ్డ రమేష్, సర్పంచ్ కొమరం సుశీల, దారా యుగంధర్, గాజుబోయిన ఏసుబాబు, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాస్ రావు, దారా రాము, గోళ్ళ భవనీ కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, కౌలురి నాగయ్య, మండవ సత్య, కాసిని శ్రీను, మద్దెల పుల్లారావు, వెలుగోటి మహేష్, దండాబత్తుల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

'రఘురాం' సంకల్పం, పల్లెల్లో వికాసం

- రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కృషి- పల్లె ముంగిట ప్రగతి బాటే లక్ష్యంగా ఖమ్మం జిల్లాలో ఉపాధి హామీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ 2025-26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ.8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు.- సింగరేణి మండలానికి సింహభాగం ఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ.152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు. మండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలా జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ.95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ.78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ.58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ.53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ.50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాథపాలెం మండలానికి రూ.42 లక్షలు (9 పనులు), వైరాకు రూ.40.50 లక్షలు (11 పనులు), కొణిజర్లకు రూ.35 లక్షలు (10 పనులు), మధిరకు రూ.22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ.22 లక్షలు (7 పనులు) కేటాయించారు. వీటితో పాటు ఎన్కూరుకు రూ.16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ.15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ.13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ.12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్‌కు రూ.10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ.9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.రూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ.1,00,50,000నిధులతో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి. నిరంతరం పర్యవేక్షించాలంటూ ఉన్నతాధికారులకు ఎంపీ ఆదేశించారు. మంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

212 హెచ్ఎల్బి లకి రెండవ విడత లో 150 సిబ్బంది కి జనగనన శిక్షణ

సంగారెడ్డి ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోజనాభా గణన -2027 లో భాగంగా ఈ రోజు జన గణన కోసం రెండవ బ్యాచ్ గణనదారులు మరియు సూపర్ వైజర్ లకి ట్రైనింగ్ స్థానిక అమ్మాయిలు జూనియర్ కాలేజీ నందు ప్రారంభించడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ఉ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ పాండు ఈ ట్రైనింగ్ సెషన్ ని ప్రారంభించడం జరిగింది. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 212 హెచ్ఎల్బి లకి రెండవ విడత లో 150 సిబ్బంది కి జనగనన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఛార్జ్ ఆఫీసర్ ఉమునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, ఫీల్డ్ ట్రైనర్ లు పాల్గొనడం గింది.

విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

బిప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,(నేటి శుభోదయ), మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ, మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు. ఇంటి వద్ద తల్లులు చేసే వంటల రుచిని గుర్తు చేసేలా పోషకాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏ టీ సి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రిషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు.ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయ పూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా పాఠశాలల్లో

మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూలి , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించ బడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా, భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో హాస్టల్ ప్రారంభం. -కాలేజీ కరపత్రాలు ఆవిష్కరణ

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి.

ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం,కాలేజీ సిబ్బంది శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు తో కలిసి అత్యుత్తమ మార్కులు సాధించిన కాలేజీ కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.... ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుండి హాస్టల్ ప్రారంభిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా, ప్రభుత్వ కళాశాలలో ఎన్నో సదుపాయాలు ఉన్నాయి అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యున్నతమైన మార్కులు సాధిస్తున్నార ని ఆయన తెలిపారు.ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధను చూపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఏన్కూర్ కాలేజీ అత్యుత్తమైన ఫలితాలు సాధించిందని కాలేజీ అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిషోర్, శివ, నవీన్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట డిపోకు చెందిన శంకర్ గౌడ్ అనే డ్రైవర్ పెట్రోల్ తో ఆత్మహత్యయత్నం

-నర్సంపేట డిపోలో ఉద్రిక్త వాతావరణం..ధర్నాకు దిగుతున్న ఆర్టీసీ కార్మికులు...

-డ్రైవర్ శంకర్ గౌడ్ పరిస్థితి విషమం..

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 23 నేటి శుభోదయ: రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకో కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా నడుపాలని చూస్తున్నది. అయిన చెక్కు చెదరని ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కదలనీయడం లేదు.అయినా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె ఉద్రిక్తతల మధ్య ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తుల డ్రైవర్లను పెట్టి బస్సులు నడిపిస్తున్నారని మనోవేదన చెంది వరంగల్ జిల్లాలో సంచలన ఘటన చోటుచేసుకుంది. నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.సమ్మె నేపథ్యంలో ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరుతూ, ఆయన తనపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన సహచరులు మరియు స్థానికులు వెంటనే స్పందించి ఆయనను అడ్డుకొని ప్రాణాపాయం నుంచి కాపాడారు.తీవ్ర గాయాలపాలైన శంకర్ గౌడ్‌ను హుటా హుటేనా నర్సంపేట హాస్పిటల్ తరలించగా,ఆయన 90 శాతం కాలిన గాయాలతో సీరియస్ గా ఉండడంతో వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.ఈ ఘటనతో నర్సంపేట డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు డీఎం డాం డాం అని నినాదాలు చేస్తూ ధర్నాతో ఆందోళన నిర్వహిస్తున్నారు

వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షనీయం

వైశ్యులంతా కాంగ్రెస్ వైపే ఉన్నారు

-వెల్జాల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దుటూరు అశోక్ గుప్తా

నేటిశుభోదయ :తలకొండపల్లి(ఏప్రిల్ 23)ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఎంతో హర్షనీయమైన విషయమని రంగారెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దుటూరి అశోక్ గుప్తా అన్నారు. గురువారం నాడు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏర్పాటు చేశారని అదేవిధంగా శ్రీ వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అమ్మవారి జయంతిని నిర్వహించేందుకు అధికారిక ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఆర్యవైశ్యులంతా ఎల్లప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్యులకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు..

చార్‌ధామ్ యాత్ర యాత్రికుల కోసం ఆరోగ్య సలహాలు మార్గదర్శకాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్ర (యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) సముద్ర మట్టానికి 2700 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయ పర్వత ప్రాంతాలలో జరుగుతుంది. విపరీతమైన చలి, తక్కువ ఆక్సిజన్, గాలి పీడనం తక్కువగా ఉండటం వల్ల యాత్రికులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. యాత్రికుల సౌకర్యార్థం ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు వెల్లడించారు.

- యాత్రకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

సురక్షితమైన ప్రయాణం కోసం ప్రణాళిక , సన్నద్ధత, వస్తువుల సేకరణ, అనే మూడు సూత్రాలను పాటించాలి.ప్రణాళిక: వాతావరణానికి అలవాటు పడటానికి కనీసం 7 రోజుల పాటు యాత్రను ప్లాన్ చేసుకోండి. ప్రయాణంలో ప్రతి 2 గంటలకు ఒకసారి 5-10 నిమిషాల విరామం తీసుకోండి.సన్నద్ధత: యాత్రకు కనీసం ఒక నెల ముందు నుండి ప్రతిరోజూ 20-30 నిమిషాల నడక, 5-10 నిమిషాల శ్వాస వ్యాయామాలు అలవాటు చేసుకోండి.ఆరోగ్య పరీక్షలు: 55 ఏళ్లు పైబడిన వారు లేదా గుండె జబ్బులు, ఆస్తమా, రక్తపోటు (బిపి), మధుమేహం (షుగర్) ఉన్నవారు యాత్రకు ముందు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. మీ డాక్టర్ అనుమతి ఇస్తేనే యాత్ర ప్రారంభించండి.

వస్తువుల సేకరణ: వెచ్చని ఉన్ని దుస్తులు, రెయిన్ కోట్లు, పల్స్ ఆక్సిమీటర్ మరియు థర్మామీటర్ వెంట ఉంచుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తమ మందులు, డాక్టర్ ఫోన్ నంబర్‌ను దగ్గర ఉంచుకోవాలి.

యాత్ర సమయంలో పాటించవలసిన నియమాలు

ఆరోగ్య కేంద్రాలు: యాత్ర మార్గంలో మెడికల్ రిలీఫ్ పోస్టులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 104 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయండి.అలవాట్లు: యాత్రలో ధూమపానం, మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలు, నిద్ర మాత్రలు తీసుకోవద్దు.ఆహారం, నీరు: రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగాలి, పోషకమైన ఆహారంతీసుకోవాలి.ఎ

- జాగ్రత్త వహించాల్సిన లక్షణాలు

ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర దగ్గు, మైకము, వాంతులు లేదా శరీరంలో ఒక వైపు తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందండి.

- ప్రత్యేక సూచనలు, హెచ్చరికలు

హై ఆల్టిట్యూడ్ అనారోగ్యం: ఎత్తు పెరిగే కొద్దీ ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి (సుమారు 17.9 శాతం నుండి 18.6 శాతం వరకు). దీనివల్ల తలనొప్పి, వికారం వంటి లక్షణాలు (ఎ.ఎమ్.ఎస్.) తలెత్తవచ్చు.ముప్పు ఉన్నవారు: గర్భిణీ స్త్రీలు, అధిక శరీర బరువు (బి.ఎం.ఐ.ం30) ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.డ్రైవర్లకు సూచనలు: పర్వత ప్రాంతాలలో వాహనం నడిపేటప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవాలి. మద్యం సేవించకూడదు, లోయల వద్ద న్యూట్రల్ గేర్ వాడకూడదు.సకాలంలో తీసుకునే తక్షణ జాగ్రత్తలు మీ ప్రాణాన్ని కాపాడుతాయి. సురక్షితమైన, ఆరోగ్యకరమైన చార్‌ధామ్ యాత్రను పూర్తి చేయాలని కోరుకుంటున్నాము.

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారిని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులతో మాట్లాడారు. భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 21 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.. కేసు నమోదు

-అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకున్న సర్పంచ్

-గ్రామంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే సహించేది లేదు

నేటిశుభోదయ:తలకొండపల్లి మండలం (ఏప్రిల్ 23) : ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా విక్రయిస్తున్నారని తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకొని గ్రామ పంచాయతీకి తరలించి అధికారులకు తెలియజేయడం జరిగింది.స్పందించిన అధికారులు ఆర్ఐ శ్రవణ్, జీ పి ఓ నర్సింహా వాహనాన్ని తనిఖీ చేసి బియ్యం సంచులను తరలిస్తున్న డ్రైవర్, మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించారు .విచారణలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్టుగా గుర్తింమని వెల్లడించారు,అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సహకరించిన సర్పంచి శేఖర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...పాల్గొన్న గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు జి. జగదీష్, వి. గోవర్ధన్, ఎ. గోవర్ధన్, డి. అశోక్, జి. మణికంఠ, మాజీ డిప్యూటీ సర్పంచ్ బి.తిరుపతి, కె సుధాకర్, కే శివ, నాగయ్య మరియు బి. మధు తదితరులతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

భగీరథ మహర్షి జయంతి వేడుకలు ముఖ్య అతిథిగాఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట లో సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి గంగను భువికి తెచ్చిన మహాత్ముడు శ్రీ భగీరథ మహర్షి అని, ఆయన ఆదర్శాలనుఅనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో చింత సాయి నాథ్, సగర సంఘం సీనియర్ నాయకులు సదాశివపేట్ బుకిని అశోక్, సంగారెడ్డి శెట్టి రవి, సగర దుంపల రామనారాయణ, మండల శివకుమార్, కొవ్వూరు శ్రీనివాస్, సగర ప్రవీణ్, సగర నర్సింలు, సగర నాగరాజ్, సగర వెంకటేష్, సగర దుర్గయ్య, కొవ్వూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందిస్తా: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 23 నేటి శుభోదయ :వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బో డిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు

నూతన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి -ఎన్.శంకర్,

మండల విద్యాధికారి, సదాశివపేట ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీ లో ప్రభుత్వ నూతన ప్రాథమిక పాఠశాలను గత విద్యా సంవత్సరం ప్రారంబించడం జరిగిదని,ఈ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడానికి అనేక ఉచిత పథకాలను అమలు చేస్తోందని,ఈ పథకాలు విద్యార్థుల హాజరు పెంపు, చదువుపై ఆసక్తి పెంపు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతున్నాయని,ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకుఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్, బెల్ట్ తదితర అవసరమైన సామగ్రి కిట్ రూపంలో అందజేయడం జరుగుతుందని ఉచిత యూనిఫాం, మధ్యాహ్నం పోషకాహారంతో కూడిన భోజనం విద్యార్థులకు ప్రతిరోజూ అందజేయబడుతోందని, డిజిటల్ విద్య,ఆరోగ్య పరీక్షలు,అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మరియు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారని,ఈ పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరియు హాజరు గణనీయంగా పెరుగుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ నూతన ప్రాథమిక పాఠశాలలో చేర్పించి, ఈ పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని హనుమాన్ నగర్ కాలనీలో నివాసం గల విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు స్థానికులకు మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, టీచర్స్ శ్రీకాంత్ జోషి,సునిత, సిఆర్పి రాజేశ్వర్,అంగన్వాడీ టీచర్ సంగీత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి

-పెద్ద ఎత్తున పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకుల పిలుపు.

ఏన్కూర్,నేటి శుభోదయ::ఈనెల 24 న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు అన్ని గ్రామాల నుంచి భారీ గా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏన్కూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వానిరెడ్డి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ సీనియర్ నాయకులు బాదావత్ బాలాజీ కేసుపల్లి, తిమ్మరావుపేట, బురద రాఘవ పురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ మాట్లాడుతూ... రైతుల సమస్యలు పరిష్కారానికి ధర్నా కీలకమని, . మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కొరత కారణంగా రైతులు తమ పంటను తక్కువ ధరకే విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్రాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా ప్రజలకు,రైతులకు న్యాయం చేసేదిగా ఉంటుందని ప్రతి ఒక్కరు సైనికుల కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారావుపేట గ్రామ సర్పంచ్ సుమలత, కనే బోయిన వెంకటేశ్వర్లు, భోగిన బోయిన వెంకటేశ్వర్లు , చల్ల కోటేశ్వరరావు, కేసు పల్లి గ్రామ సర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లు, రాయల నరసింహారావు, కొమ్మిని నరసింహారావు, భూక్య రామారావు ,చింత నిప్పు రామారావు, పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నాం

మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ నీచ రాజకీయాలను నిరసిస్తూ,మహిళా ఆగ్రహ యాత్ర

హైదరాబాద్,ఏప్రిల్ 23(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ట్యాంక్ బాండ్ కార్యాలయం నుండి ఇందిరా పార్క్ వరకు మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ నీచ రాజకీయాలను నిరసిస్తూ,మహిళా ఆగ్రహ యాత్రలో పాల్గొనుటకు హఫీజ్ పేట్ డివిజన్,హుడా కాలనీ నుండి అధిక సంఖ్యలో బీజేపీ మహిళా కార్యకర్తలతో కలిసి బయలుదేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్,మాజీ కౌన్సిలర్ రమణయ్య,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,పవన్ కుమార్,శ్రీనివాస్ బీజేపీ మహిళా నాయకురాలు శోభా నాగమణి,శాంత,పల్లవి,జ్యోతి,బాలామణి,చిన్మయి,కిషోరి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :పిల్లల చదువు పై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల జోగిపేట (బాలికలు)లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు అందించాలని, సమస్యలు ఉన్నపక్షంలో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమస్యలను స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు హాస్టల్‌లో ప్రతిరోజు ఒక గంటపాటు ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధానాన్ని అమలు చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తోందని, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరై, పిల్లలతో కలిసి ఒక పూట భోజనం చేసేలా అన్ని వసతి గృహాలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో పెరుగుతున్న మానసిక, భావోద్వేగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి వారికి మానసిక ధైర్యం అందించాలని సూచించారు.విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, సంక్షేమ వసతి గృహాలలో అందుతున్న నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం 2025-26 విద్యాసంవత్సరంలో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రిన్సిపాల్ రజని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్రవంతి, డిప్యూటీ వార్డెన్ జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధాతా సొసైటీ సౌజన్యంతో టైలరింగ్ లో 30 మంది మహిళలకు శిక్షణ



వనస్థలిపురం,ఏప్రిల్ 23(నేటి శుభోదయ):ఎలాంటి ఉపాధి లేక ఇబ్బందులు పడుకున్న మహిళలకు టైలరింగ్ నేర్చుకుని తన సొంత కాలపై నిలబడేందుకు మంచి అవకాశం అని విధాత సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు శ్రీలత తెలిపారు.గురువారం విధాతా సొసైటీ ఆధ్వర్యంలో టైలరింగ్ (స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇన్ టైలరింగ్)నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలకు నిరుద్యోగ యువతులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారి జీవితాల్లో స్వావలంబనను తీసుకురావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి బేసిక్ టైలరింగ్ టెక్నిక్స్,అడ్వాన్స్‌డ్ డిజైనింగ్,బ్లౌజ్,చుడిదార్,పిల్లల డ్రెస్సులు,స్కర్ట్‌లు మొదలైనవి నేర్పించడం జరిగిందన్నారు.ఇందులో 30 మంది మహిళలు శిక్షణ పొందడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం విధాత స్వచ్ఛంద సేవాసంస్థ వాలంటీర్లు సునీత,మౌనిక,మమత తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాలు లేదా పాల్గొనడానికి:9542366556 సంప్రదించగలరు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

సమీక్షా సమావేశంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,(నేటి శుభోదయ),ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయనమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ దఫాలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమకావాల్సిన బిల్లుల విషయంలో ఎదురవుతున్న లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు నిలిచిపోకుండా స్థానిక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. స్థానిక పరిధిలోని సమస్యలను ఇక్కడే పరిష్కరించి, రాష్ట్ర స్థాయిలోని పెండింగ్ అంశాలను సత్వరమే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ బిల్లుల విషయంలో పేద లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, కమిషనర్ సుజాత, ఎంపిడివోలు, తహసీల్దార్లు, గృహనిర్మాణ శాఖా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్

(బాయ్స్-1)లో ఘనంగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ నిర్వహణ

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పటంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ ఉ జూనియర్ కాలేజ్ (బాయ్స్--1)లో గురువారం ఘనంగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రాములు సర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయంగా మాట్లాడారు...స్కూల్‌లో అందిస్తున్న ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం గురించి సమగ్రంగా వివరించారు.విద్య అనేది జీవితాన్ని మారుస్తుంది, భవిష్యత్తును నిర్మిస్తుంది అనే విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అలాగే 2026--2027 విద్యా సంవత్సరానికి కొత్త అడ్మిషన్ల కోసం సహకరించాలని, ఈ మంచి విద్యా అవకాశాన్ని ఇతర విద్యార్థులకు కూడా తెలియజేయాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన తరగతి టాప్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం ద్వారా వారి కృషిని అభినందించారు. ఇది ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్కూల్ కోఆర్డినేటర్ జాకిర్, పి ఈ టి అజీజ్, సిబ్బంది రమేష్ రెడ్డి, విఠల్ రెడ్డి, అనంత్ రాజ్, ప్రసాద్, నవనీత, అక్బర్, బుజమ్మ. ఆస్రా సుల్తానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా, ప్రేరణాత్మకంగా ముగిసింది.

బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి జాతర తొలి గురువారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంమానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఏడు గురువారాలు, ఏడు ఆదివారాలు నిర్వహించే ఈ జాతరలో భాగంగా మొదటి గురువారం సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆశీస్సులు తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య, ప్రధాన అర్చకులు మరియు ఎక్స్ ఆఫీసియో సభ్యుడు శ్రీకాంత్ స్వామి, అర్చకులు సిద్ధు స్వామి, నాగేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, దేవస్థానం కమిటీ సభ్యులు,మానూర్ ఎస్సై కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, వార్డు సభ్యులు, దిలీప్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలకు రావాలి

- చదువుకోవడం పిల్లల హక్కు - చదివించడం పెద్దల బాధ్యత

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :ఖేడ్ నియోజకవర్గంపెద్ద శంకరంపేట (ఏ) మండల కేంద్రంలోని జెడ్.పి.హెచ్.ఎస్ గురువారం వివిధ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలకు రావాలని అన్నారు. పాఠశాలలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ..విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువులో పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ప్రతి చిన్నారిని పాఠశాలకు పంపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుల బృందంసత్య కుమార్, లక్ష్మణ్, సుధీర్,హనుమండ్లు , గోపాల్, ఉదయ్ కుమార్, సంపూర్ణ ,పుష్పలత , శ్రీనివాస్,హరీష్ ,అశ్విని , రెబ్కాదయానంద్ పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి

: రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శివ కుమార్

గజ్వేల్, 23 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శివకుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి పై కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి మేడ్చల్ జిల్లా కొర్రెముల గ్రామ నివాసి శ్రీకాంత్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని, క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుల ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ప్రచారం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మద్ది మహేందర్ రెడ్డి గారు కబడ్డీ క్రీడా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని, ఇది క్రీడా వాతావరణాన్ని దెబ్బతీసే చర్య అని అన్నారు. అలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడంలో అసోసియేషన్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, యువ ప్రతిభా క్రీడాకారుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని శివ కుమార్ స్పష్టం చేశారు.

పాఠశాల సంసిద్ధత మేళా గ్రాడ్యుయేషన్ డే అన్న ప్రాసనలో ,ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,ఏప్రిల్23(నేటి శుభోదయం):రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి బాబుల్ రెడ్డి నగర్. 2 అంగన్వాడీ కేంద్రంలో జరిగిన శేరిలింగంపల్లి ప్రాజెక్టు లోని మైలారదేవ్ పల్లి సెక్టార్ అంగన్వాడీ పిల్లలకు సంబంధించి పాఠశాల సంసిద్ధత మేళా,గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమనికి తల్లుల సమక్షంలో పిల్లల అన్న ప్రాసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేష్ ను సాదరంగా స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సన్మానించిన అంగన్వాడి సిబ్బంది,తదుపరి వెంకటేష్ చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో తేనీటి పాయసం తినిపించటము జరిగినది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..అంగన్వాడి ద్వారా గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు సరైన పోషకాహారాలు అందించాలని ఏదైనా అవసరమైన వేళ తన సహకారం ఉంటుందని వెంకటేష్ తెలిపారు,అదేవిధంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందిని అభినందించారు.చిన్నారులు సంతోషంగా పౌష్టికాహారాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్తా,యాదగిరి భాస్కర్,మల్లేష్ నేత,సురేష్,దుర్గ ప్రసాద్,ఆకుల శ్రీను,రాయుడు,పూజారి రవి,ఎడ్యుకేషన్ మాస్టర్ ట్రైనర్ హిమబిందు అంగన్వాడీ టీచర్స్ అనిత,మాధవి,లక్ష్మీ,రత్న, భానుప్రియ,సంగీత,వరలక్ష్మి గర్భిణీ మహిళలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులుగా పొన్న గణేష్ బాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,(నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పొన్న గణేష్ బాబు నియమించారు. భద్రాచలం లోని పద్మశాలి సంఘము యొక్క భవన్ లో మాజీ ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ గుండేటి శ్రీధర్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ కొత్తగూడెం ఈ సి మెంబర్ సామంతుల నరేష్ తదితరుల సమక్షంలో గణేష్ బాబుకి పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పద్మశాలీలను ఐక్యంగా ముందుకు తీసుకువెళ్తానని నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పొన్న.గణేష్ బాబు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య

ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 23:ఇబ్రహీంపట్నం గత కొన్ని సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించి తక్షణమే పరిష్కరించి సమ్మె ను విరమింప చేసే ఆలోచన చేయాలని పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఇబ్రహీంపట్నం డిపోలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆర్టీసీలో గత పది సంవత్సరాల కింద ఉన్న వేతనాలు తీసుకుంటున్నారని, 2021 2025 వేతన సవరణ చేయకపోవడం వల్ల ఆర్థికంగా అతలాకుతలం అవుతున్నారని,ఉద్యోగ భద్రత ఊసే లేకుండా పోయిందని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ప్రధానమైన మహాలక్ష్మి స్కీమును ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆర్టీసీ కార్మికుల భుజాల మీద వేసుకొని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ఆర్టీసీ కార్మికుల వల్లనే ప్రభుత్వం ఏర్పడిందన్న ముఖ్యమంత్రి ఎందుకు వారిని రోడ్లమీద వేసి ఇబ్బందికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు.ఆర్టీసీ కార్మికులు మా బ్రాండ్ అంబాసిడర్ లు అన్న ముఖ్యమంత్రి వారి కార్మికుల సమస్యలపై ఎందుకు నోరు మీద పడడం లేదు తెలపాలని ప్రశ్నించారు. విపరీతంగా ఎలక్ట్రికల్ బస్సులు వచ్చి కార్మికుల ఉద్యోగ భద్రతకే ముప్పు వాటిలిందని ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీలోని ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాల వల్ల కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని ప్రభుత్వం నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు కార్మిక సంఘాల అనుమతిని ఎందుకు ఇవ్వడం లేదు తెలపాలని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణకై జరుగుతున్నటువంటి ఈ సమ్మెలో ప్రజా రవాణా ప్రజల కోసం ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి ప్రజా అవసరాలు తీరే విధంగా చొరవజేపాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల కార్మికులకు తీవ్రమైన పని భారం పెరిగిన రోజుకు 60 లక్షల ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ కార్మికుల పరిస్థితి పెనం మీద నుండి కోయిల పడ్డట్టు అయిందని వాపోయారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె నివారణకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చైర్మన్: యాదగిరి,కన్వీనర్: జంగయ్య జాయింట్ కన్వీనర్: నర్సింహ చీఫ్ అడ్వయిజర్ అంజయ్య ,సుధాకర్, రామచంద్ర .శ్రీవారి. సదానందం. నారాయణ మహిళా కన్వీనర్: కల్పన.కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు స్కూల్స్

కళాశాలలలో అదనపు గదులు మినీ స్టేడియం కోసం డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డిఈ. ఏఈ డిస్టిక్ నిర్మాణ ఎస్టిమేషన్ను కలెక్టర్ గారికి పంపించడం జరిగింది.

సదాశివపేట ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి: సదాశివపేట పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ హైస్కూల్లో మినీ స్టేడియం మరియు 12 అదనపు తరగతి గదులు అలాగే జూనియర్ కాలేజ్ లో కూడా 15 అదనపు తరగతి గదులు మరియు కాంపౌండ్ వాల్ అలాగే పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ 4 అదనపు తరగతు గదులు మరియు టాయిలెట్స్ సిద్దాపూర్ కాలనీ కాలనీ గల డిగ్రీ కాలేజ్ తరగతి గదులు 10 అలాగే రెండు బోర్లు మళ్ళీ కాంపౌండ్ వాల్ సిద్ధాపూర్ ప్రైమరీ స్కూల్లో 8 గదులు వీటన్ని నిర్మాణం గురించి ఎస్టిమేషన్ వేయడం జరిగింది డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రాజు ఏ ఈ ప్రవీణ్ రెడ్డి వీటి యొక్క నిర్మాణ ఎస్టిమేషన్ను కలెక్టర్ కి పంపించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి.మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. అలాగే వైస్ చైర్మన్ రేణుక చిరు. కౌన్సిలర్లు శంకర్ గౌడ్. పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. మొహమ్మద్ షాజ్జి. తుల్జారాం. కొత్త గొల్లశేఖర్ .కలీం .ఖురేషి. నర్సింలు .బిట్ల ప్రేమ్ కుమార్, వైద్యం పవన్, భరత్. వాజిద్. దుబాయ్ వాజిద్. మరియు పట్టణ నాయకులు నాయకులు పట్నం సుభాష్ వాసిం భాయ్ శరత్ చంద్ర, గుండు రవికుమార్, విజయ్ కుమార్ రైపాటి రమేష్ వజిత్ తుకారాం నాగేష్ పాల్గొనడం జరిగింది

ఫ్యామిలీ బెనిఫిట్ పథకం కింద 18 నుండి 60 సంవత్సరాల లోపు చనిపోయిన వ్యక్తికి 20000 ప్రభుత్వం అందిస్తుంది

- ఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మండలం ఎంపీడీవో కార్యాలయం ద్వారా ఫ్యామిలీ బెనిఫిట్ పథకం ద్వారా 18 నుండి 60 సంవత్సరాలు దాటకుండా మృతి చెందిన వ్యక్తులకు 20వేల రూపాయలు ప్రభుత్వం నుండి ఇస్తామని ఎంపీడీవో తెలిపారు గతంలో రెవెన్యూ అధికారులకు ఈ పథకం ద్వారా దరఖాస్తులు చేసుకుంటే వారు ఇచ్చేవారు ప్రస్తుతం రెవెన్యూ అధికారుల నుండి ఈ పథకాన్ని రద్దుచేసి ఎంపీడీవో ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదన పంపాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి రేషన్ కార్డు డెత్ సర్టిఫికెట్ తీసుకొని మీ సేవలో దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని ఇచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కు పంపించి 20 వేల రూపాయలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి అన్నపూర్ణ రేషన్ కార్డు ఉండరాదని ఆయన పేర్కొన్నారు తెల్ల రేషన్ కార్డు ఉండాలని వారికి తప్పకుండా ఈ పథకంలో అర్హత ఉంటుందని ఎంపీడీవో తెలిపారు చనిపోయిన వ్యక్తికి చిన్న పిల్లలు ఉండాలని ఆయన పేర్కొన్నారు చనిపోయిన వ్యక్తి భార్య పేరుతో 20 వేల రూపాయలు వస్తాయని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

గ్రామ ప్రజలకు అండగా ఉంటా = 2 లక్షల 26 వేల ఇంటి టాక్స్ కట్టిన = సర్పంచ్ వినోద్ రాథోడ్

(నేటిశుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామా సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ,, ఎన్నికలలో హామీలో భాగంగా నేను ఇచ్చిన మాట ప్రకారం పడమటి తండా మరియు ఎన్టీఆర్ తండా ప్రజలకు ఐదు సంవత్సరాల వరకు ఇంటి టాక్స్ పూర్తిగా కడతానని ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఈ సంవత్సరం గాను రెండు లక్షల 25 వేల రూపాయలను మొదటి సంవత్సరంలో చెల్లించడం జరిగింది అదేవిధంగా పదవిలో ఉన్నంతకాలం గ్రామ ప్రజలకు ఇంటి టాక్స్ విముక్తి ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... గ్రామ సర్పంచ్ కాట్రావత్ వినోద్ రాథోడ్ ,ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను,బాబు లాల్,సేవ్య, రమేష్ నాయక్, బుజ్జి,లక్ష్మణ్, సురేష్, భాస్కర్, మోహన్,హరిచంద్, శ్రీకాంత్, మధు, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

చలి వేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

ఏన్కూర్, నేటి శుభోదయ::వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా బాట సారుల దాహార్తిని తీర్చేందుకు ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ.... వేసవిలో ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీటిని అందించడం అభినందనీయమని కొనియాడారు. నిత్యం వివిధ పనుల మీద మండల కేంద్రానికి వివిధ గ్రామాల ప్రజలు వస్తుంటారని దీంతో వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు ,ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య లాల్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, చందమామ నరసింహారావు, కుసిని రోశయ్య, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



: మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టీ న్యూస్ రిపోర్టర్ విశాల్ యాదవ్ మల్కాజిగిరి, ఏప్రిల్ 23:మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులకు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ విశాల్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విశాల్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. మల్కాజిగిరి ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్లు (ఆర్ఓబీలు), రైల్వే అండర్ బ్రిడ్జ్లు (ఆర్యూబీలు) నిర్మాణానికి ఆయన తీసుకుంటున్న చొరవ నియోజకవర్గ అభివృద్ధికి దోహదం చేస్తోందని తెలిపారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన విశాల్ యాదవ్కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల ఆశీర్వాదాలతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవిమాత జయంతి రాష్ట్ర అధికార కార్యక్రమంగా ప్రకటింపు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండవల్లి

తెలంగాణ రాష్ట్రంలో వాసవిమాత జయంతిని అధికారిక రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కీ మండవల్లి సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ మండవల్లి సురేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం వాసవిమాత పట్ల ఉన్న భక్తి, గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుందని, అలాగే సమాజంలోని ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.వాసవిమాత ఆరాధన భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని, ఆమె ఆత్మత్యాగం, ధర్మ పరిరక్షణకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు.ఇలాంటి నిర్ణయాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంస్కృతులు, సంప్రదాయాలకు సముచిత గౌరవం లభిస్తుందని, ఇది సమాజ సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వాసవిమాత జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా యువతలో సాంప్రదాయ విలువలు, నీతి మార్గాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వాసవి సమాజం అంతటా ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సానుకూల నిర్ణయాలు కొనసాగాలని కోరారు

కేశంపేటలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

కేశంపేట,నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలోని 108 అంబులెన్స్పై రంగారెడ్డి జిల్లా ఈఎంతో రాజబాబు, పిఎం జోన్ సాయి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్లోని ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ, అత్యవసర చికిత్సకు ఉపయోగించే మెడికల్ పరికరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమర్జెన్సీ సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించాలంటే పరికరాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అలాగే రోగులకు వేగంగా స్పందిస్తూ నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఇఎంజె బి. సురేష్, పైలట్ దీపక్ పాల్గొన్నారు. మొత్తం సేవల నిర్వహణపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

కేకే కమిటీ విధానంపై అసంతృప్తి సమాన న్యాయం కోరుతున్న ఉద్యమకారులు

టి యు ఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి

మంథని, ఏప్రిల్-23, నేటి శుభోదయ: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ప్రభుత్వం మరియు కేకే కమిటీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేకే కమిటీ మూడు కేటగిరీల విధానం ఉద్యమకారుల జీవితాలతో చెలగాటం చేస్తోందని, తక్కువ మందిని మాత్రమే ఎంపిక చేసి మిగతా ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే మొదటి దఫా, రెండో దఫా అనే విధానాన్ని నిలిపివేసి, ఒకేసారి అందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె సూచించిన విధంగా ఉద్యమకారులను మూడు కేటగిరీలుగా విభజించాలని పేర్కొన్నారు. మొదటి కేటగిరీలో 1969 ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు, మలిదశ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు, అలాగే మలిదశలో వికలాంగులైనవారు ఉండాలని సూచించారు. రెండో కేటగిరీలో ఎఫ్ఐఆర్ నమోదై కోర్టు చుట్టూ తిరిగినవారిని చేర్చాలని, మూడో కేటగిరీలో బైండోవర్ కేసులు ఎదుర్కొన్నవారు, పేపర్ కటింగ్ల ద్వారా ఉద్యమనేపథ్యం ఉన్నవారు, ఎలాంటి కేసులు లేకున్నా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నవారు, ఉద్యమ నాయకత్వం వహించినవారిని చేర్చాలని తెలిపారు. ఈ విధంగా మూడు కేటగిరీల్లో ఉద్యమకారులను ఎంపిక చేసి అందరికీ సమానంగా న్యాయం చేయాలని ప్రభుత్వం మరియు కేకే కమిటీకి విజ్ఞప్తి చేశారు. లేదంటే ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపునిస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్పూర్ మండల అధ్యక్షుడు రామస్వామి, సిహెచ్ ప్రతాపరెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్ద రెండవ రోజు ఉద్రికత్త

కార్మికుల సమస్యలు తీరేవరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదు

సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలోని.. మహేశ్వరం డిపో వద్ద మధ్యాహ్నం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ఆర్టీసీ కార్మికులు సమ్మె కొనసాగిస్తుండగా ప్రభుత్వం ప్రవేట్ డ్రైవర్లతో బస్సులు నడిపిస్తుందని దీంతో కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు అక్కడే ఉన్న డ్రైవర్లు బస్సును అడ్డుకోవడానికి ప్రయత్నించారు వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి అదేవిధంగా ఆర్టీసీ సమ్మెలో భాగంగా రెండవ రోజు ఎలాంటి అనుభవం లేని ప్రైవేట్ డ్రైవర్లను తీసుకొచ్చి ఆర్టీసీ బస్సులను ఇచ్చి పంపడానికి డిఎం ప్రయత్నం చేశారని డిపో వద్ద ఉన్న కార్మికులు మరియు జేఏసీ నాయకులు అనడంతో అక్కడ తొక్కిసలట జరిగింది కార్మికులకు గాయాలు కూడా అయినట్టుగా జేఏసీ నాయకులు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి నాయకులతో పాటు జేఏసీ నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగిందని ఆర్టీసీ కార్మికులు పత్రిక విలేకరులకు తెలియజేశారు

ఆర్టీసీ ఉద్యోగులకు ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మద్దతు

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఇస్తామని ఎన్నో హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత మర్చిపోయారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారు చర్చలకు వస్తామన్న వారిని పిలవకపోగా వారు సమ్మెకు పిలుపునిస్తే వారు సమ్మె చేయకుండా పోలీసులు పెట్టి కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీలు నెరవేర్చ వరకు వారి వెంటే ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నర్సింహారెడ్డి,నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు: పరమేష్, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు:బి. నగేష్ సెట్, మాజీ సర్పంచులు రాజు నాయక్ రవీందర్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయమైనది

: డి.ఈ.ఓ బి రంగయ్య నాయుడు

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 23 నేటి శుభోదయ: ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయమైనదని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి బి రంగయ్య నాయుడు అన్నారు.ప్రభుత్వ సహాయక శ్రీకృష్ణ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న శ్రీ పెరంబుదూర్ రమాదేవి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ ఆటోనగర్ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గిర్మాజిపేటలో డెప్యూటేషన్ పై పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందారు. గిర్మాజిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ),బి. రంగయ్య నాయుడు విచ్చేసి పదవీ విరమణ పొందుతున్న రమాదేవిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ సహజమని అందుకు ఏ ఒక్కరు చింతించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఓపెన్ స్కూల్ మాజీ కోఆర్డినేటర్ వరియోగుల సురేష్ మాట్లాడుతూ ఎస్ రమాదేవి వివిధ పాఠశాలల్లో డిప్టేషన్ పై పనిచేస్తూ ఆయా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరయోగుల పవన్, ఎస్టియు రాష్ట్ర నాయకులు సదయ్య, శ్రీధర్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్, బుచ్చిరెడ్డి, రమాదేవి, శ్రీకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శివకుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్ర.రవికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో సీనియర్ ఫోటోగ్రాఫర్ మృతి

మంథని, ఏప్రిల్ -23, నేటి శుభోదయ: మంథని పట్టణానికి చెందిన గంధం నగేష్,(55) శ్రీ రామ ఫోటో స్టూడియో యజమాని, వడదెబ్బతో ఆకస్మికంగా మృతి చెందాడు. గురు వారం విధినిర్వహణలో ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్లి కర్ణ వేద కార్యక్రమానికి ఫోటోలు తీసి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చే క్రమంలో కస్మాత్తుగా పడిపోయాడు. అది గమనించిన స్థాని కులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసు పత్రికి చికిత్స నిమి త్తం తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు.ఫోటోగ్రాఫర్ నగేష్ మృతి పట్ల మంథని పట్టణంలోని ఫోటోగ్రాఫర్ల యూనియన్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గ్రామీణ యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలి

ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి

27 ఏళ్లుగా పేదవారికి అంకితభావంతో సేవలందిస్తున్నాం... ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్

కురుమిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ ల ప్రధానం ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 23:గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇచ్చే ప్రోత్సహిస్తే అద్భుతాలను సృష్టిస్తారని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో గురువారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని,ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు.అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్, పాస్టర్ కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్, కె. జాన్, బి.శ్యామ్, పి. రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రమేష్, ఎం.మహేందర్, కె.లాజర్,కె.కృష్ణ,గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.27 ఏళు ్లగాపేదవారికిఅంకితభావంతో సేవలందిస్తున్నాం.ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్కందుకూరు ప్రాంతంలో ఎమ్మాస్ మినిస్ట్రీస్ గత 27సంవత్సరాలుగా పేదవారి అభివృద్ధి కోసం నిరంతర సేవలు అందిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్ తెలిపారు. సమాజంలోని పేద వెనుకబడిన వర్గాల జీవితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ విద్య, ఉచిత వైద్య శిబిరాలు వంటి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అదనంగా, అనాథ పిల్లల కోసం అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ఆశ్రయం కల్పిస్తూ, వారి భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కూడా సంస్థ సేవలను విస్తరించింది. అక్కడ అనాథ పిల్లల కోసం ప్రత్యేక అనాథాశ్రమం ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యమని డైరెక్టర్ బీసీ పాల్ వివరించారు. అలాగే, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, బీదవారి అభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్మాస్ మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఎస్.దేవకుమార్, క్రిస్టఫర్ సత్యరాజ్, ట్రేజరర్ కె.ఆనంద్ ప్రేమ్ రాజ్, తదితరులున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ అభినందనీయం రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ కార్డు రాకుండా ఉండకుడదని అర్హులకు అందరికీ అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయడం అభినందనీయమన్నారు.ఒక ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఉచితంగా జర్నలిస్టులకు కార్డులు అందిస్తున్నారంటే మొదట ఊహించ లేదు.వెల్నెస్ వారికి అభినందనలు తెలుపుతున్నమన్నారు.బుధవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం వెల్నెస్ ఎండి అసద్,ఉపాధ్యక్షులు భార్గవ్,ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్పర్సన్ డా.కవిత రెడ్డి,డిపి అర్ ఓ పద్మశ్రీ పాల్గొన్నారు.జర్నలిస్టులపై కర్క రమేష్ రాసి పాడిన పాట ను శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ వెల్నెస్ హాస్పిటల్ తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి వర్కింగ్ జర్నలిస్టులకి వైద్య సహాయం కల్పించాలని కోరినప్పుడు రెండు లక్షల వరకు యూనైటైట్ ఇన్స్యూరెన్స్ కంపెనీతో ఇన్స్యూరెన్స్ చేయించారన్నారు.అందులో 1/3 జర్నలిస్టులు కట్టాలని,2/3 ప్రభుత్వం భరించిందన్నారు.ఆరోగ్య శ్రీ పేదలకు వర్తించేలా ఉండేదని,వర్కింగ్ జర్నలిస్ట్ లకు కూడా రాజశేఖర్ రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు.కేసీఆర్ హయంలో రెండేళ్లు కార్డులు పనిచేశాయని,ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లింపులు చేయకపోవడంతో వైద్య సేవలు అందించలేకపోయారన్నారు.తాను చైర్మన్ గా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా బకాయిలు చెల్లించి కార్డులు పనిచేసేలా చేశామన్నారు.దేశంలోనే 29 రాష్ట్రాలలో ఉన్న కార్డులలో రెండు తెలుగు రాష్ట్రలలో ఉన్న కార్డులే ఎక్కువని గుర్తు చేశారు.అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కార్డులు అందేలా చూస్తామన్నారు.డిస్క్ జర్నలిస్టులకు కూడా గతంలో లాగే ఇస్తామన్నారు.జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.అక్రిడిటేషన్ దరఖాస్తు ప్రక్రియలో సందేహాలు నివృత్తి చేయడంతో పాటు మరో సమావేశంలో మార్పులు చేర్పులు కలెక్టర్,డిపిఆర్ఓలకు పంపిస్తామన్నారు.ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామాన్నారు.రాష్ట్రంలోఎక్కడ లేని విధంగా నిజామాబాద్ వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు అందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వాలు ఉచిత విద్యా,వైద్యం ప్రజలకు అందించాలని,పేద ప్రజలకు కాలవాల్సిన విద్య,వైద్యం,ఇల్లు అందనంత కాలం దేశం అభివృద్ధి జరుగదన్నారు.రెండు మూడు రోజుల్లో ఇండ్ల స్థలాల కోసం రెవెన్యూ మంత్రితో సమావేశం ఉందని,జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల మాదిరిగానే జారీ చేయనున్న అక్రిడిటేషన్ కార్డులు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందరికీ వర్తించేలా కార్డులు రూపొందిస్తున్నామన్నారు.మంచి చెడును గుర్తించి ముందుకు వెళ్ళక పోతే సమాజంతో పాటు మనమే నష్టపోతామని,పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందాలంటే అర్హులకు మాత్రమే కార్డులు అందేలా చూడాలన్నారు.స్వతంత్రత గలది జర్నలిజమని,ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు.మెయిన్ మీడియా వైఫల్యాల వల్లనే సోషల్ మీడియా మీద ప్రజలు ఆధార పడుతున్నారన్నారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు నియమ నిబంధనలు ఉంటాయని సోషల్ మీడియా కు ఎలాంటి నిబంధనలు లేకుండా పోవడంతో వారికి నచ్చిన విధంగా రాస్తున్నారని అన్నారు.సమాజ హితం కోరే వాళ్ళు జర్నలిస్టులని,పత్రిక స్వేచ్ఛను కాపాడే వారీగా ఉండాలన్నారు.ఎన్ ప్యానల్ లో ఉన్న లేకున్నా,ఆర్ ఎన్ ఐ,పి జి ఐ ఉండి పత్రికలు ప్రింట్ చేస్తున్న వారికి రెండు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు.జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని తమ దృష్టికి తీసుకువచ్చారని,జర్నలిస్టుల ఐక్యత ప్రదానమని,ఇవే జర్నలిస్టులను

రక్షిస్తాయన్నారు.వార్తలు,కథనాల ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగించడం గొప్ప విషయమని,జర్నలిజాన్ని రక్షించుకుందామన్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడుతూ....విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,రోజు క్రమం తప్పకుండా నడక,వ్యాయామం చేయాలన్నారు.జర్నలిస్టుల సేవలను గుర్తించి,వెల్నెస్ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత హెల్త్ కార్డులు అందించడం అంటే మామూలు విషయం కాదని,వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.ప్రైవేట్ ఆస్పత్రి అనగానే లాభాల కోసం చూస్తారన్న అపోహ ప్రజల్లో ఉంటుందని,వెల్నెస్ యాజమాన్యం ద్వారా ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం వైద్య వృత్తికి మరింత ఖ్యాతిని పెంచుతుందన్నారు.వైద్యం సామాన్యులకు చేరువకావాలని,జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం గొప్ప విషయమని,తన వంతుగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వెల్నెస్ హాస్పిటల్ ఎండి అసద్ మాట్లాడుతూ .. 2018లో అమీర్‌పేటలో ప్రారంభమైన వెల్నెస్ మా సేవలు నేడు 7 బ్రాంచులు పూర్తి చేసుకొని,ఎనిమిదవ బ్రాంచ్ ప్రారంభించనున్నామన్నారు.జర్నలిస్టు మిత్రులు కలసినపుడు ఏదైనా చేయాలని ఆలోచించామని ఈ ఉచిత హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు అత్యాధునిక చికిత్సలు పూర్తి ఉచితంగా అందుతాయన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు పంచరెడ్డి శ్రీకాంత్,వాగ్మా రే సుభాష్ లు మాట్లాడుతూ..వెల్నెస్ సహకారంతో నగర జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు.వెల్నెస్ ఆసుపత్రి యజమాన్యాన్ని కలిసినప్పుడు నగర జర్నలిస్టులకు ఏదైనా చేయాలని ఆలోచించి ఉచిత వైద్యం కోరగా ఫ్యామిలీ హెల్త్ కార్డు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.విధి నిర్వహణలో బిజీగా ఉండే జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని

నిలబెట్టుకుంటూ,రాష్ట్రంలోనే మొదటిసారిగా నిజామాబాద్‌లో ఈ హెల్త్ కార్డుల పంపిణీ చేయడం,వెల్నెస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో.. కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు,సీనియర్ జర్నలిస్టులు,నగర జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ కు రేడియేషన్ థెరపీతో అరుదైన చికిత్స

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రాంతానికి చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శస్త్ర చికిత్స అందించామని గురువారం ఖమ్మం యశోద హాస్పిటల్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు . ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ (శ్వాసనాళికను తెరవడం) చేశారు . తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్సు) వ్యాపించి , అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది . అంతటి వృద్ధాప్యం, బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని , నయం చేయడం కష్టమని భావించారు . సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది . మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి , క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి స్కాన్, బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు . ఆమె వయస్సు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని , రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారు . ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు . ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు . చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు . మెదడు కణితులు , ప్రోస్టేట్ , ఊపిరితిత్తులు , కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స . ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం , రోగి ఒత్తిడిని తగ్గించడం, దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చు . ఎం ఆర్ ఎల్ ఐఎన్ఏసి తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసింది . ఈ సాంకేతికత కచ్చితత్వం, భద్రతను మెరుగుపరచడమే కాకుండా , ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుంది," అని డాక్టర్ ప్రదీప్ కరుమంచి అన్నారు . భారతదేశంలో ఎం ఆర్ ఎల్ ఐఎన్ఏసి కు మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

జిల్లాలో ఆహార భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.జిల్లా ఆహార భద్రత అధికారి శరత్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,(నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆహార భద్రత శాఖ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆహార భద్రత అధికారి శరత్ ఒక ప్రకటన లో తెలిపారు. అక్టోబర్ 2025 నుండి ఇప్పటి వరకు జిల్లాలోని మణుగూరు, చర్ల , దుమ్ముగూడెం, అశ్వారావుపేట, అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపహాడ్, పాల్వంచ తదితర మండలాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు, స్వీట్స్ షాపులు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ తనిఖీలలో భాగంగా వివిధ ఆహార పదార్థాలపై సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించిన 42 మంది వ్యాపారుల పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించామని పేర్కొన్నారు. లోపాలు గుర్తించిన సంస్థలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేసి, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కఠినంగా ఆదేశించామని వెల్లడించారు.ప్రజల ఆరోగ్య విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన, జిల్లాలోని అన్ని ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. అక్టోబర్ 2025 నుండి ఎన్ఫోర్స్మెంట్ సాంపిల్స్ -- 70, సర్వైలెన్స్ సాంపిల్స్ -- 105, మొత్తం తనిఖీలు (ఎఫ్ ఓ ఎస్ సి ఓ ఎస్) -- 210, నాణ్యత లోపం కేసులు -- 21, అసురక్షిత ఆహార కేసులు -- 09, లైసెన్స్ మేళాలు -- 03, జారీ చేసిన లైసెన్సులు -- 111, జారీ చేసిన రిజిస్ట్రేషన్లు -- 343, ఇంప్రూవ్మెంట్ నోటీసులు -- 15, పరిష్కరించిన కేసులు -- 12వసూలు చేసిన జరిమానా -- రూ" 53,000ప్రత్యేక డ్రైవ్స్ --06ప్రజలు కూడా ఆహార భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని శరత్ కోరారు. ఎక్కడైనా అశుభ్రత, కల్తీ లేదా నాణ్యతలేని ఆహారం విక్రయం జరుగుతున్నట్లు గమనించినట్లయితే పాల్వంచలోని ఐడిఓస కార్యాలయంలో ఎఫ్3 గదిలో ఉన్న ఆహార భద్రత కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఆహార భద్రత శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

చలి వేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

ఏన్కూర్, నేటి శుభోదయ::వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా బాట సారుల దాహార్తిని తీర్చేందుకు ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఏన్కూర్ యూత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సమన్వయంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గురువారం చలివేంద్రాన్ని

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవిలో ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీటిని అందించడం అభినందనీయమని కొనియాడారు. నిత్యం వివిధ పనుల మీద మండల కేంద్రానికి వివిధ గ్రామాల ప్రజలు వస్తుంటారని దీంతో వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు ,ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య లాల్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, చందమామ నరసింహారావు, కుసిని రోశయ్య, తదితరులు పాల్గొన్నారు

నేరేడ్‌మెట్‌లో వివాహిత ఇద్దరు పిల్లలతో అదృశ్యం

నేరెడ్ మెట్ , ఏప్రిల్ 23:నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత తన ఇద్దరు చిన్నారులతో కలిసి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి ప్రసన్న తెలిపిన వివరాల ప్రకారం... శక్తినగర్‌కు చెందిన కె. అంజు (28) ఈ నెల 21వ తేదీ ఉదయం సుమారు 7.30 గంటలకు తన ఇద్దరు పిల్లలు దత్తా (2), తేజశ్రీ (2)తో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.సాయంత్రం వరకు ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై బంధువులు, పరిచయస్తుల వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో భర్త కె. చందు ఫిర్యాదు మేరకు నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అంజు ఎత్తు సుమారు 5 అడుగులు ఉండగా, బయటకు వెళ్లినప్పుడు పంజాబీ డ్రస్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెకు తెలుగు, ఓడియా, నేపాలీ, హిందీ భాషలు తెలుసునని పేర్కొన్నారు.అదృశ్యమైన మహిళ, చిన్నారుల ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలి

పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,(నేటి శుభోదయ),రాష్ట్రంలో పద్మశాలీలు రాజకీయశక్తిగా ఎదిగిన నాడే మనకు గుర్తింపు ఉంటుందని పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పేర్కొన్నారు. భద్రాచలంలో గురువారం భద్రాచలం పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో పద్మశాలీలు వెనుకబాటు తనం వల్ల మనకు ఇతర కులాల మాదిరిగా ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు ఎక్కువగా అందడం లేదని, మనలో ఐఖ్యత పెరిగితే అది మన కులానికి బలంగా మారి మనకు ప్రయోజనం చేకూర్చుతుందని అన్నారు. పద్మశాలీకులస్తులందరూ మీ స్థానిక ప్రాంతాల్లో జరిగే వివిధ ఎన్నికల్లో స్వచ్ఛందంగా పోటీ చేసిన నాడే మనకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

పద్మశాలీలు తమ ఐక్యతను చాటి కుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం భద్రాచలం పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షులు జివివి సుదర్శనరావు, అధ్యక్షులు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావులు మాట్లాడుతూ భద్రాచలం డివిజన్‌లో పద్మశాలీలాల అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులందరం ఐక్యగా కలిసి కృషి చేద్దామని, భద్రాచలం పట్టణంలో ఉన్న పద్మశాలీలందరం ఐక్యంగా కలిసి ఒకే కుటుంబంగా మెలగాలన్నారు. సభ్యత్వ నమోదు, సంఘం తరపున చేపట్టే కార్యక్రమాలకు అందరూ తగిన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం పట్టణ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి వి వి సుదర్శన్ రావు, అధ్యక్షులుగా సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరరావు, కోశాధికారిగా రవీందర్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పెరి వెంకట హరి హర కిషన్, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి సోమ రమేష్, పట్టణ పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

విద్యార్థులు వేసవి కాలాన్ని వృధా చేయకండి

- హాసన్ పర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకృష్ణ

- ఇంటర్ లో 100శాతం ఉత్తీర్ణతపై హర్షం

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 23 నేటి శుభోదయ :విద్యార్థులు వేసవి కాలాన్ని వృధా చేసుకోకుండా మైండ్ స్పార్క్ అనే యాప్ ని డౌన్లోడ్ చేసుకుని ప్రతిరోజు గంట పాటు ప్రాక్టీస్ చేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హసన్ పర్తి ప్రిన్సిపల్ సుధాకృష్ణ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రం నందు గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకృష్ణ 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, పెన్నులు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకృష్ణ మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో 100% ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆర్ జె సి సెట్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించడం వల్లే వారు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.ఈ సమావేశంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చింతల్ మెట్ అడ్డాలో ఏఐటియుసి 141వ మేడే

గోడ పత్రిక విడుదల:ఎఐటియుసి మండల అధ్యక్షుడు ఎండి సలీం

రాజేంద్రనగర్,ఏప్రిల్23(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని చింతల్ మెట్ అడ్డాలో ఏఐటియుసి రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో 141వ మేడే గోడ పత్రికను ఆవిష్కరించారు.ఎఐటియుసి మండల అధ్యక్షుడు ఎండి సలీం,మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా,సిపిఐ చింతల్ మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్,కార్యాలయం కార్యదర్శి జి సత్యం,ఏఐటీయూసీ మండల నాయకులు హుస్సేన్, మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట డిపో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

నర్సంపేట, నేటి శుభోదయ ::: ఆర్టీసీ కార్మికులు వారి న్యాయబద్ధమైన కోరికలపై తీసుకున్న సమయాన్ని పోలీసులు భగ్నం చేయాలని చూస్తున్నారని దాన్ని నిరసిస్తూ నర్సంపేట డిపో కి చెందినటువంటి డ్రైవర్ శంకర్ గౌడ్ గురువారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడటంతో స్థానికంగా ఉన్నటువంటి కార్మికులు మంటలను ఆర్పి వేసి సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించడం జరిగింది. డ్రైవర్ శంకర్ గౌడ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు అతను శరీర భాగాలు చాలావరకు కాలిపోవడంతో అతనిని వెంటిలేషన్ పై ఉంచడం జరిగిందని దీనిపై తదుపరి పరీక్షల అనంతరం అతని ఆరోగ్యం వివరిస్తామని వైద్యులు తెలియజేయడం జరిగింది. ఈ పరిస్థితి చూసిన ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులు కార్మిక సంఘ నాయకులు పోలీసుల యొక్క చర్య పై తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోలీసులు ప్రభుత్వం కి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకొచ్చి తమ న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చి ప్రభుత్వం తమతో కలిసి నడిచే విధంగా చర్యలు తీసుకున్న విధంగా కృషి చేయాలని, లేని పక్షంలో ఈ సమ్మెనే ఇంకా ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మిక సంఘాలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం మొండి వైఖరికి పోయి అనేక చోట్ల ప్రైవేటు డ్రైవర్లతో ఆర్టీసీ బస్సులు నడిపించడంతో అనేకచోట్ల ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలకు కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడే పరిస్థితి కూడా మనం రెండు రోజుల బట్టి చూస్తూనే ఉన్నాం అని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి తమతో చర్చలు జరిపి తమ న్యాయబద్ధమైన 32 కోరికలు ఏవైతే ఉన్నాయో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వం ఏర్పట్టానికన్న ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తమకి ఏవైతే రావాల్సిన హక్కులపై మేనిఫెస్టోలో చేర్చారో అవి తక్షణమే పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకోవాలని కోరారు . మరొకసారి ప్రజలు , వివిధ రాజకీయ పార్టీలు కూడా తమకు సహకరించి తమ హక్కులకి భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకంగా

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

: మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

కొండపాక, 23 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని దర్గా, రాంపల్లి, గిరాయిపల్లి, మరియు రవీంద్ర నగర్ గ్రామాలలో ఐకెపి (×ఖూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చేముందు రైతులు తూకం కోసం నిర్దేశించిన తేమ శాతం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి అన్ని వసతులను కల్పించారాని తెలిపారు. ధాన్యం సేకరణ పూర్తయిన వెంటనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షుడు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా కేకే కమిటీ యొక్క విధి విధానాలు

మా సంఘం యొక్క సెక్రటేరియట్ ముట్టడి ఫలితమే కేకే కమిటీ నిర్మాణం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణం, కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్ధత ఉండాలని సూచించారు . కమిటీని గుర్తించే విధానం కూడా ఏ, బి, సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల జనుల సమ్మె ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలి , బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు , సి క్యాటగిరిలో బైండెవరు కేసులు , ఉద్యమ సంఘం నాయకులు , ఫోటో వీడియో క్లిప్పింగులు , ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలి . ఉద్యమకారులు అందరికి న్యాయం చెయ్యాలి . ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నికాసమైన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5 శాతం వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం , వైస్ చైర్మన్ బచ్చల పద్మాచారి , వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్ , కోఆర్డినేటర్ గా కోడిరెక్క ఉమాశంకర్ ,కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్ ,బాలిని భాస్కర్ రెడ్డి , బొబ్బిలి భరత్ చంద్ర , బురాన్ , ఆసిఫ్ , మోత్కురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , కామన అనంత లక్ష్మి , నల్ల స్వరూప రెడ్డి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు .

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కృష్ణవేణి శ్రీను

(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 23) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మాట్లాడుతూ..గ్రామానికి చెందిన నందిగామ చంద్రయ్యా అనారోగ్యం తో మరణించడం జరిగింది కుటుంబానికి సిరిగిరిపురం గ్రామ పంచాయతీ పాలకమండలి తరుపున 20,000 రూపాయల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది సిరిగిరిపురం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ మరియు పాలకమండలి అండగా ఉంటుందని ఈసందర్భంగా తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను మరియు ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ వార్డు సభ్యులు కాసుల ప్రేమలత రవి , చిట్టే పర్వతాలు , ఆవ జగమ్మ బీరప్ప , బండ స్వప్న నరసింహ,కౌలోజీ సత్యనారాయణ చారి , గండికోట ఈదయ్య , గండికోట బాబు పాల్గొనారు

అలియాబాద్‌లో స్వర్ణ హోల్‌సేల్ రైస్ డిపో ప్రారంభం

శామీర్ పేట, ఏప్రిల్ 23:అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో స్వర్ణ హోల్‌సేల్ రైస్ డిపోను మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి డిపోను ప్రారంభించిన ఆమె, ప్రజలకు నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ డిపో ప్రారంభంతో స్థానికులకు అవసరమైన ఆహార ధాన్యాలు సులభంగా లభ్యమవుతాయని, వ్యాపార కార్యకలాపాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారుకార్యక్రమం లో కౌన్సిలర్ ముద్దం సుధాకర్ రెడ్డి, నాయకులు కందుల శ్రీనివాస్, కోదూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ అభినందనీయం

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ కార్డు రాకుండా ఉండకుడదని అర్హులకు అందరికీ అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయడం అభినందనీయమన్నారు.ఒక ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఉచితంగా జర్నలిస్టులకు కార్డులు అందిస్తున్నారంటే మొదట ఊహించ లేదు.వెల్నెస్ వారికి అభినందనలు తెలుపుతున్నమన్నారు.బుధవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం వెల్నెస్ ఎండి అసద్,ఉపాధ్యక్షులు భార్గవ్,ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్పర్సన్ డా.కవిత రెడ్డి,డిపి అర్ ఓ పద్మశ్రీ పాల్గొన్నారు.జర్నలిస్టులపై కర్క రమేష్ రాసి పాడిన పాట ను శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ వెల్నెస్ హాస్పిటల్ తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి వర్కింగ్ జర్నలిస్టులకి వైద్య సహాయం కల్పించాలని కోరినప్పుడు రెండు లక్షల వరకు యూనైటెడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీతో ఇన్స్యూరెన్స్ చేయించారన్నారు.అందులో 1/3 జర్నలిస్టులు కట్టాలని,2/3 ప్రభుత్వం భరించిందన్నారు.ఆరోగ్య శ్రీ పేదలకు వర్తించేలా ఉండేదని,వర్కింగ్ జర్నలిస్ట్ లకు కూడా రాజశేఖర్ రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు.కేసీఆర్ హయంలో రెండేళ్లు కార్డులు పనిచేశాయని,ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లింపులు చేయకపోవడంతో వైద్య సేవలు అందించలేకపోయారన్నారు.తాను చైర్మన్ గా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా బకాయిలు చెల్లించి కార్డులు పనిచేసేలా చేశామన్నారు.దేశంలోనే 29 రాష్ట్రాలలో ఉన్న కార్డులలో రెండు తెలుగు రాష్ట్రలలో ఉన్న కార్డులే ఎక్కువని గుర్తు చేశారు.అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కార్డులు అందేలా చూస్తామన్నారు.డిస్క్ జర్నలిస్టులకు కూడా గతంలో లాగే ఇస్తామన్నారు.జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.అక్రిడిటేషన్ దరఖాస్తు ప్రక్రియలో సందేహాలు నివృత్తి చేయడంతో పాటు మరో సమావేశంలో మార్పులు చేర్పులు కలెక్టర్,డిపిఆర్ఓలకు పంపిస్తామన్నారు.ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.రాష్ట్రంలోఎక్కడ లేని విధంగా నిజామాబాద్ వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు అందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వాలు ఉచిత విద్యా,వైద్యం ప్రజలకు అందించాలని,పేద ప్రజలకు కాలవాల్సిన విద్య,వైద్యం,ఇల్లు అందనంత కాలం దేశం అభివృద్ధి జరుగదన్నారు.రెండు మూడు రోజుల్లో ఇండ్ల స్థలాల కోసం రెవెన్యూ మంత్రితో సమావేశం ఉందని,జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల మాదిరిగానే జారీ చేయనున్న అక్రిడిటేషన్ కార్డులు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందరికీ వర్తించేలా కార్డులు రూపొందిస్తున్నామన్నారు.మంచి చెడును గుర్తించి ముందుకు వెళ్ళక పోతే సమాజంతో పాటు మనమే నష్టపోతామని,పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందాలంటే అర్హులకు మాత్రమే కార్డులు అందేలా చూడాలన్నారు.స్వతంత్రత గలది జర్నలిజమని,ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు.మెయిన్ మీడియా వైఫల్యాల వల్లనే సోషల్ మీడియా మీద ప్రజలు ఆధార పడుతున్నారన్నారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు నియమ నిబంధనలు ఉంటాయని సోషల్ మీడియా కు ఎలాంటి నిబంధనలు లేకుండా పోవడంతో వారికి నచ్చిన విధంగా రాస్తున్నారని అన్నారు.సమాజ హితం కోరే వాళ్ళు జర్నలిస్టులని,పత్రిక స్వేచ్ఛను కాపాడే వారీగా ఉండాలన్నారు.ఎన్ ప్యానల్ లో ఉన్న లేకున్నా ఆర్ ఎన్ ఐ,పి జి ఐ ఉండి పత్రికలు ప్రింట్ చేస్తున్న వారికి రెండు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు.జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని తమ దృష్టికి తీసుకువచ్చారని,జర్నలిస్టుల ఐక్యత ప్రదానమని,ఇవే జర్నలిస్టులను రక్షిస్తాయన్నారు.వార్తలు,కథనాల ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగించడం గొప్ప విషయమని,జర్నలిజాన్ని రక్షించుకుందామన్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడుతూ....విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,రోజు క్రమం తప్పకుండా నడక,వ్యాయామం చేయాలన్నారు.జర్నలిస్టుల సేవలను గుర్తించి,వెల్నెస్ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత హెల్త్ కార్డులు అందించడం అంటే మామూలు విషయం కాదని,వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.ప్రైవేట్ ఆస్పత్రి అనగానే లాభాల కోసం చూస్తారన్న అపోహ ప్రజల్లో ఉంటుందని,వెల్నెస్ యాజమాన్యం ద్వారా ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం వైద్య వృత్తికి మరింత ఖ్యాతిని పెంచుతుందన్నారు.వైద్యం సామాన్యులకు చేరువకావాలని,జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం గొప్ప విషయమని,తన వంతుగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వెల్నెస్ హాస్పిటల్ ఎండి అసద్ మాట్లాడుతూ ..2018లో అమీర్‌పేటలో ప్రారంభమైన వెల్నెస్ మా సేవలు నేడు 7 బ్రాంచులు పూర్తి చేసుకొని,ఎనిమిదవ బ్రాంచ్ ప్రారంభించనున్నామన్నారు.జర్నలిస్టు మిత్రులు కలసినపుడు ఏదైనా చేయాలని ఆలోచించామని ఈ ఉచిత హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు అత్యాధునిక చికిత్సలు పూర్తి ఉచితంగా అందుతాయన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు పంచరెడ్డి శ్రీకాంత్,వాగ్మా రే సుభాష్ లు మాట్లాడుతూ..వెల్నెస్ సహకారంతో నగర జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు.వెల్నెస్ ఆసుపత్రి యజమాన్యాన్ని కలిసినప్పుడు నగర జర్నలిస్టులకు ఏదైనా చేయాలని ఆలోచించి ఉచిత వైద్యం కోరగా ఫ్యామిలీ హెల్త్ కార్డు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.విధి నిర్వహణలో బిజీగా ఉండే జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ,రాష్ట్రంలోనే మొదటిసారిగా నిజామాబాద్‌లో ఈ హెల్త్ కార్డుల పంపిణీ చేయడం,వెల్నెస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో.. కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు,సీనియర్ జర్నలిస్టులు,నగర జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

"చేతికి పని, జీవితానికి వెలుగు"

జన శిక్షణ సంస్థాన్ నిరుపేదల జీవితాల్లో నిశ్శబ్ద విప్లవం

ఖమ్మం, నేటి శుభోదయ :: దేశంలో అనేక కుటుంబాలు పేదరికం, అక్షరాస్యత లోపం, అవకాశాల కొరతలతో చీకట్లో మగ్గుతున్న వేళ ఒక చిన్న ఆశాకిరణంలా వెలుగొందుతోంది జన శిక్షణ సంస్థాన్ (జేఎస్ఎస్). మినిస్ట్రీ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రెప్రేయూర్షిప్ ఆధ్వర్యంలో స్థానిక సంభాని గగర్లో నడుస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మంది నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. పరిమిత కాలం శిక్షణలో భాగంగా ఇక్కడ ఇంటిలో ఉండే మహిళలకు కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత, బ్యూటీషియన్ స్రవంతి ల ద్వారా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మాటలకే పరిమితం కాకుండా, నిజ జీవితాలను మార్చే శక్తిగా మహిళలను తీర్చిదిద్దుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల అట్టడుగు వర్గాల్లోనూ చదువు మధ్యలో మానేసిన యువత, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు, ఇవాళ జేఎస్ఎస్ ద్వారా కొత్త దారి కనిపెడుతున్నారు. వారి ఇంటి దగ్గరే శిక్షణ అందిస్తూ కుట్టు, బ్యూటీషియన్ పనులు, చిన్న నైపుణ్యాలను నేర్పిస్తోంది. ఒకప్పుడు రోజువారీ కూలి కోసం ఎదురు చూసిన చేతులు. ఇప్పుడే ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధిని నిర్మిస్తున్నాయి. ఒకప్పుడు ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలు ఇప్పుడే గౌరవంగా జీవిస్తున్నాయి. ఈ మార్పులో ముఖ్యంగా మహిళల పాత్ర విశేషం. ఇంటి పనులకే పరిమితమైన వారు భవిష్యత్తులో కుటుంబానికి ఆధారంగా మారుతున్నారు.తమ చేతులతో సంపాదిస్తూ పిల్లలకు మంచి భవిష్యత్తు అందించనున్నారు. వారిలో కనిపిస్తున్న ఆత్మగౌరవం ఈ పథకం నిజమైన విజయానికి నిదర్శనం.

జన శిక్షణ సంస్థాన్ మహిళలకు ఎంతో అండ - కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత

జన శిక్షణ సంస్థాన్ లక్ష్యం స్పష్టంగా ఒకటే,

"స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి, జీవనోపాధి ద్వారా గౌరవం." అందించే లక్ష్యంతో ముందుకుపోతుందని, ఇది మహిళలకు ఎంతో అండగా ఉంటుందని కుట్టు శిక్షణ అందిస్తున్న నవిత అన్నారు. కనీసం కత్తెర కూడా పట్టుకోలేని మహిళలు మా దగ్గర శిక్షణ పొందిన తరువాత నైపుణ్యం కలిగిన మహిళలుగా తయారై తమ కాళ్లపై తాము నిలబడుతున్నారని ఆమె తెలిపారు. సమాజంలో మార్పు పెద్ద పెద్ద మాటలతో రాదని, చిన్న నైపుణ్యాలతో పెద్ద జీవితాలను నిర్మించే ఇలాంటి కార్యక్రమాలతోనే వస్తుందని ఆమె చెప్పారు.– మహిళలకు అపూర్వ అవకాశం : బ్యూటీషియన్ స్రవంతి జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఇప్పటివరకు రెండువేల మందికి వరకు శిక్షణ ఇచ్చామని, ఇక్కడ 45 రోజుల శిక్షణ అనంతరం కొంతమంది దాతల సహకారంతో కుట్టు మిషన్లు కూడా అందించనున్నట్లు స్రవంతి తెలిపారు. ఒక చిన్న శిక్షణ ఒక పెద్ద మార్పుకు నాంది అవుతుందని, ఒక చిన్న అవకాశం ఒక కుటుంబం భవిష్యత్తును మార్చుతుందని ఆమె చెప్పారు. ఇలా అనేక జీవితాల్లో వెలుగు నింపుతూ, "చేతికి పని జీవితానికి గౌరవం" అనే నినాదాన్ని జన శిక్షణ సంస్థాన్ నిజం చేస్తోందని ఆమె తెలిపారు.

వేసవి యోగశిక్షణ తరగతులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: మే నెల 1వ తారీకు నుండి 15వ తారీకు వరకు ప్రత్యేకంగా వేసవి యోగశిక్షణ తరగతులు నిర్వహించుచున్నామని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ కమ్మర్తపు గోపాల్ రావు తెలిపారు విద్యార్థుల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి ఆరోగ్యము పెంచుకొనుటకు మానసిక ఒత్తిడి తగ్గించుకొని మనసు ప్రశాంతత గా ఉంచుకొనుటకు క్రమశిక్షణ పెంపొందించుకొనుట కు ఈ వేసవి సెలవులను ఉపయోగించుకునే గొప్ప అవకాశం కల్పిస్తున్నామని వారు తెలిపారు ఈ సందర్భంగా యోగా శిక్షణ శిబిరం డైరెక్టర్ యోగ మాస్టర్ యందవ రమేష్ ఆధ్వర్యంలో యోగాసనా శిక్షణ శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కవిత మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల నందు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఆ సంఘం కోకన్వీనర్ ఈ కిషోర్ యోగ టీచర్ కే సీతారాములు ఎం సృజన ఇతర కార్యవర్గ సభ్యులు మరియు గురుదక్షిణ ఫౌండేషన్ యోగ సాధకులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

కుకునూరుపల్లి, 23 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కుకునూర్ పల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పాల్గొన్నారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్త ప్రవీణ్ సోదరుని వివాహానికి హాజరైన ఆమె, నూతన వధూవరులను పుష్పగుచ్ఛంతో అభినందించి ఆశీర్వదించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాల్లో జరిగే శుభకార్యాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, బీసీ సంఘాల జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా రంగానికి సేవలకు గాను డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకు సన్మానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: జేఎన్‌టీయూ పాలక మండలి సభ్యునిగా నియమితులైన ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ని వివిధ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. ఎం. అరుణ్, మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, హెచ్‌డబ్ల్యుఓల ఫోరం జిల్లా అధ్యక్షులు దళితరత్న కోటపాటి రుక్మారావు, హైకోర్టు అడ్వకేట్ నాళ్ళ భానుచందర్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ లెక్చరర్ వడిగా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు, డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు విద్యా రంగంలో విశేష కృషి చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. జేఎన్‌టీయూ పాలక మండలిలో ఆయన నియామకం విద్యా వ్యవస్థకు మరింత బలాన్ని చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు నియామకం సంస్థకు గర్వకారణమని తెలిపారు. ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన కృషి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు విద్యా రంగంపై ఉన్న అంకితభావం, నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

వైరా, నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జానకిపురం ప్రధానోపాధ్యాయులు గొండేల శ్రీనివాస్ కుమార్ ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుమార్ సేవలను శ్లాంఘించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయుచున్న పెద్ద బీరవల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని దొడ్డా శారదను కూడా సన్మానించారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అయిన శ్రీనివాస్ కుమార్ 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపారని కొనియాడారు. ఉన్నత స్థాయిలో వదిగి ఉండటం ఆయనను చూసి నేర్చుకోవచ్చని కాంప్లెక్స్ కార్యదర్శి జల్లా కోటయ్య తదితరులు పేర్కొన్నారు.అలాగే వారి పెద్ద బీరవల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని దొడ్డా శారద కూడా ఈ పాఠశాలకు వచ్చి కొద్ది కాలమే అయినప్పటికి, పాఠశాలను ఉన్నత స్థాయిలో నిలిపారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.వీరికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కరామత్ అలీ అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు ఒకటే

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలి.. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాలయాపన.. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :కాలేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని స్పష్టమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం పిసి గోష్ కమిషన్ పేరుతో రెండేళ్లపాటు కాలయాపన చేసిందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,హరీష్ రావును,కేటీఆర్ ను అరెస్ట్ చేస్తామని ప్రకటించిందన్నారు.కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ప్రాజెక్టు వ్యవహారంలో లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని స్వయంగా కాంగ్రెస్ ఆరోపించి,ఇప్పుడేమో కోర్టులో 9 వేల కోట్లు అవినీతి జరిగిందంటూ పిటిషన్ వేయడం వెనక ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు.అవినీతి పరులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని చట్టపరంగా కోర్టు ముందు సమర్థవంతంగా ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీబీఐ దర్యాప్తుకు కేంద్రానికి లేఖ రాయాలన్నారు.అలాగే హై కోర్టు స్టే ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాలన అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు.అర్బన్ లో పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు.సిడీపీ ఫండ్ లేక పనులు ముందుకు సాగడం లేదన్నారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇందూరుకు వచ్చిన ప్రతిసారి అభివృద్ధి అంటారు,కానీ నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయడం లేదని విమర్శించారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ రెండు దోచుకోవడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు.అలాగే మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం దారుణమన్నారు.సమావేశంలో ఫ్లోర్ లీడర్ ప్రమోద్,కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్,మల్కాయి మహేందర్,సీనియర్ నాయకులు న్యాలం రాజు,ఇప్పకాయల కిషోర్,సత్యపాల్,పుట్ట వీరేందర్,మండల అధ్యక్షుడు పడాల భూపతి,పిల్లి శ్రీకాంత్,అమంద్ విజయ్,మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మెతో స్తంభించిన జనజీవనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె జనజీవనం స్తంభించిపోయింది. బస్సులు ఎక్కడికక్కడ ఆర్టీసీ డిపోలోనే, బస్టాండ్ లోనే నిలిపి వేయడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల సాధన కోసం డిపోల వద్ద ధర్నాలు, నిరసన, ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ సమ్మె వల్ల రోజువారి ప్రయాణం చేసే దినసరి వేతన కార్మికులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది. వాళ్లు పనులకు వెళ్లలేని పరిస్థితి కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పెట్టడం వల్ల ఆర్టీసీ సమయం వల్ల వారికి ఈ రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. ఉద్యోగరీత్యా గ్రామాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఉపాధ్యాయులకు ఉద్యోగులకు బస్సులు నిలిపి పేయటం వల్ల వ్యయ ప్రయాసలకు పడవలసి వస్తుంది. ముఖ్యంగా పరీక్షల కాలంలో ఆర్టీసీ సమ్మె వల్ల పరీక్ష కేంద్రాలకు చేరుకునే సమయానికి చేరాలంటే విద్యార్థులకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది. బస్సు పాసులు ఉన్న అధిక మొత్తం చెల్లించి పరీక్ష కేంద్రం రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుండి వైద్య నిమిత్తం కోసం పట్టణాలకు వచ్చే వృద్ధులకు పేషెంట్లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి అవసరాన్ని దృశ్య అత్యవసరాల దృశ్య ఇదే అదనుగా కొంతమంది ఆటో డ్రైవర్ ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. డిమాండ్ చేస్తున్నారు. ఈ కష్టకాలం లో అన్ని వర్గాల వారికి చిరు వ్యాపారస్తులకు విద్యార్థులకు ఆటంకం ఏర్పడుతుంది. ప్రైవేట్ వాహనదారులకు గిరాకీ పెరగటం వల్ల లెక్కకు మించి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ వాహనదారులకు ఆటో వాహనదారులకు ఈ సమ్మె ఒక అదనగా వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. సమ్మె మూలంగా రైళ్ళను ఆశ్రయించటం తో రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతుంది.

పెళ్లి సీజన్లు కావటంతో ప్రైవేట్ బస్సుల వాహనాలకు అధిక డిమాండ్ ఈ సమ్మె వల్ల కలుగుతుంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచు కొని ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. సత్వరమే ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవ చూపి సమ్మెను విరమింప చేసే విధంగా చర్చలు కొనసాగించాలని అన్ని వర్గాల వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కష్టకాలంలో సైతం తెలియదు ప్రయాణికులు ఎదుర్కొంటున్న అసౌకర్యాలు ఆర్టీసీ సంఘాలు సహృద్భావంతో మెలిగి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది మరి.

సంగారెడ్డి పట్టణం లోని 27 మంది పేపర్ బాయ్స్ కు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి, మల్కాపూర్ లలో వివిధ పత్రికలకు ఏజెంట్ గా పనిచేస్తూ ఉపాధి పొందుతున్న 27 మంది బాలురుపేపర్ వేయడానికి తమకు సైకిళ్ళు కావాలని జగ్గారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించిన బాలురు

గురువారం 27 మంది కి సైకిళ్ళుపంపిణీ చేసిన జగ్గారెడ్డిచదువుకుంటూ పేపర్ వేసి ఉపాధి పొందుతున్న వారు కొందరైతే, చదువు మానేసి ఉపాధి పొందుతున్న వారు మరికొందరుచదువు మధ్యలో మానేసిన వారికి ఇంట్రెస్ట్ ఉంటే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పిన జగ్గారెడ్డిసైకిళ్ళు కావాలని నమోదు చేసుకున్న మరో 500 మంది స్కూల్ విద్యార్థులువిడతల వారిగా పంపిణీ చేయాలని సూచించిన జగ్గారెడ్డి

హన్మంత్, హరి కృష్ణ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామం (పాపమాగడ్డ) సమీపంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఎంఎస్‌డీ చిట్ ఫండ్స్ మరియు శ్రీ మొబైల్ కేర్ ఆధ్వర్యంలో హన్మంతు, హరి కృష్ణ సమన్వయంతో ఘనంగా చలి వేంద్రం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, పోచమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎండ తీవ్రతలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చలి వేంద్రం ద్వారా ప్రయాణికులు, కూలీలు, స్థానిక ప్రజలు తాగునీరు పొందుతూ ఉపశమనం పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రభుత్వం పేదల పక్షాన్నే పని చేస్తుంది మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :బాల్కొండ నియోజవర్గంలోని కమ్మర్పల్లి,వేల్పూర్ మండలంలోని కోన సముందర్,లక్కోరా,నర్సాపూర్ గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మనలా మోహన్ రెడ్డి.లబ్ధిదారులు రేఖ భూమేశ్వర్ విజయ లక్ష్మి,మండల వాణి శేఖర్,పుష్ప మల్కాయ్య ల ఇందిరమ్మ గృహ ప్రవేశలలో పాల్గొన్నారు.తదనంతరం నర్సాపూర్ గ్రామ పంచాయతీలో నర్సాపూర్ గ్రామ సర్పంచ్ లతా శేఖర్,ఉపసర్పంచ్ రాజకుమార్,పాలకవర్గం మానాల మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యంగా ప్రతి నిరుపేదకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణానికి సహకరిస్తామని చెప్పినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకుంటూ ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నూతనంగా ఇల్లు నిర్మాణానికి సహకరించి బాల్కొండ నియోజకవర్గంలో కూడా 3500 పనులు ప్రారంభించి పూర్తయిన ఇండ్లకు గృహప్రవేశానికి రావడం చాలా సంతోషంగా భావిస్తున్నాం ఎందుకంటే గతంలో పదియేలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉండడానికి ఇల్లు లేని సందర్భంలో అక్కడక్కడ కొన్ని ఇల్లు తప్ప ఎక్కడ నిర్మించలేరు.కానీ ఈరోజు ప్రతి ఒక్కరికి వారి కలని నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ఈ నియోజవర్గంలో ఇల్లు నిర్మించుకున్నటువంటి లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఇల్లు నిర్మించుకోవాలంటే ఇంట్లో పెద్ద అన్నగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు లబ్ధిదారుల మాటల్లో ఆనందాన్ని చూస్తున్నాం కాబట్టి కచ్చితంగా ఈ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తది త్వరలోనే మళ్లీ ప్రతి నియోజకవర్గంలో 3500 కేటాయించి మరొక 3500 కుటుంబాలకు అవకాశాన్ని కల్పిస్తున్నాం అందుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,మహేష్ కుమార్ గౌడ్ కి,సుదర్శన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో పాలెపు నరసన్న ఏఎంసీ చైర్మన్,సంకట రవి మండల ప్రెసిడెంట్,వేల్పూర్ మండల ప్రెసిడెంట్ నర్సారెడ్డి,లక్కోరా సర్పంచ్ దాసరి అపర్ణ రాజేశ్వర్,ఉప సర్పంచ్ ఆత్మరం బస్సాపురం లత శేఖర్,సర్పంచ్ నర్సాపూర్,కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి,పడగల గ్రామ సర్పంచ్ రాజు,రాజకుమార్ ఉప సర్పంచ్ నర్సాపూర్,గణేష్,సంజీవ్,లింబాద్రి,రమేష్ గౌడ్,సర్పంచ్ రాములు,అనిల్ ఉప సర్పంచ్,చిన్నోల్లారెడ్డి కొనపూర్ సర్పంచ్ సామ మహేందర్ విలేజ్ ప్రెసిడెంట్, ఆర్మూర్ మోహన్ చిన్న హనుమాన్లు పోచంపల్లి రమేష్ వేల్పూర్ రమణ గౌరాయి నరేందర్ బట్టల హేమంతు యూత్ కాంగ్రెస్,బాలేరవ్ శంకర్ ఉప సర్పంచ్ కొనసాముందర్,అబ్దుల్ రఫీ,పడిగేలా ప్రవీణ్,బట్టల సతీష్,మోర్తాడ్ నిరాజ్,పాలెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

: నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ మొట్ట మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట ఇటీవల అకాల మరణం పొందిన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సతీమణి గౌసియా హుస్సేని, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ల మరణానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని, అదే విధంగా ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని ఈ కార్యక్రమాలను మనం ప్రతి గ్రామములో ప్రతి గడపకు చేరవేసే కార్యక్రమం తీసుకోవాలని, కార్యవర్గ కమిటీ సభ్యులు అందరూ క్రమశిక్షణతో జిల్లాలో పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని కోరారు. మన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మన కమిటీ నామమాత్ర కమిటీగా కాకుండా పనిచేసే కమిటీగా పేరు తీసుకురావాలని కోరారు. అన్ని మండలాలలో మండల అధ్యక్షులతో కలిసి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం, ఇతర కమిటీల ఏర్పాటు, రాబోవు రోజుల్లో రానున్న జెడ్ పి టి సి, ఎంపిటిసి ఎన్నికలకు సమాయత్తం కావాలని కోరారు. ప్రస్తుతం జరుగుచున్న ఆర్ టి సి సమ్మెపై మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వములో ఆర్ టి సి కార్మికులు చేసిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతును ఇచ్చామని, ప్రభుత్వం వారి పట్ల సానుకూల దృక్పథములో వున్నదని, ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య భద్రత లక్ష్యముగా పనిచేస్తున్నదని, ఆర్ టి సి సంస్థను నిర్వీర్యం అయ్యే పరిస్థితి నుండి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సహచర మంత్రుల నాయకత్వములో సంస్థను లాభాల బాటలో తీసుకొనివచ్చారని, మహాలక్ష్మీ పథకం ద్వారా ఇపుడిపుడే సంస్థ తన కాళ్ళ మీద నిలబడుతున్న తరుణములో ఉద్యోగులు సమ్మె చేయడం అటు ఆర్ టి సి సంస్థకు, ఇటు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా వున్నదని, ఒకప్పుడు అనేక ఆర్థిక పరిపాలన ఇబ్బందులు ఎదుర్కొన్న టి జి ఎస్ ఆర్ టి సి ఈరోజు ప్రభుత్వ సహకారం, కార్మికుల అంకిత భావం కష్టపడే నైజం వల్ల ఒక బలమైన ప్రజా సంస్థగా ఎదిగిందని, ఇటువంటి తరుణములో కార్మికులు సమ్మెపై పునరాలోచించు కోవాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మరియు అందరి ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి (వైశాఖ శుక్ల పక్ష దశమి తిథి ఏప్రిల్ 26) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పండుగల దినోత్సవం గా జి. ఓ. జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు. ఈ సమావేశం నందు సభ్యులు పై విషయములపై చర్చించి, ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, మలీదు హైమావతి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాపా సుధాకర్, కళ్లెం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కిలారి అనిల్ కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కంచర్ల వెంకట నర్సయ్య, రామసహాయం హరిత రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, దొడ్డా పుల్లయ్య, బానోతు రామమూర్తి, కమటాల రేణుక, కొప్పుల ప్రభావతి రెడ్డి, మహమ్మద్ హఫీజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, గోవింద్ శ్రీనివాస్ అధికార ప్రతినిధులు కలవకుంట్ల గోపాలరావు, కర్నాటి రామారావు, పమ్మి అశోక్, బచ్చలకూర నాగరాజు, గంగిశెట్టి ప్రసాద్, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులు సమ్మె దృష్ట్యా సంగారెడ్డి బస్ డిపో వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదు, ముందస్తు సమాచారం సేకరించాలి.అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సంగారెడ్డి బస్ డిపో ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అక్కడి బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపోలో ఉన్న ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. బస్సులు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమ్మె శాంతియుతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే డిపో పరిసరాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. ప్రజలు, కార్మికులు పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ బస్సులు నడపడానికి అర్హత కలిగిన డ్రైవర్లు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి విధుల్లో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విజిటింగ్ లో ఆర్ టి సి డిపో మేనేజర్ ఉపేందర్, డిఎస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రాము నాయుడు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణరెడ్డి, కొండాపూర్ సిఐ కుమన్ కుమార్ తదితరులు ఉన్నారు.

నిజామాబాదు పోలీస్ కమీషనర్ ని కలిసిన అదనపు డి.సి.పి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :గురువారం నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్యని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ అదనపు డి.సి.పి(అడ్మిన్) నగ్రాలే శుభం ప్రకాష్ పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అదనపు డి.సి.పి(అడ్మిన్)ని స్వాగతిస్తూ అభినందించారు.

ధన్వాడలో వైభవంగా దత్తాత్రేయ స్వామి వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు దంపతులు

మంథని, ఏప్రిల్ -23, నేటి శుభోదయ: మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ 5వ వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు దంపతులు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ దత్తాత్రేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఆనందంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, యాగాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా అలంకరించాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సంఘం తరఫున ఆహ్వానం.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సదాశివపేట ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేటలోశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి తేదీ 26 ఏప్రిల్ 2026 నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన జగ్గారెడ్డి ని జయంతి ఉత్సవాలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సంఘం తరఫున ఆహ్వానించడం జరిగింది. మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపునైనది...ఈ కార్యక్రమానికి ఆలయ సంఘం అధ్యక్షుడు అనుముల సాయిరాజ్ మరియు కార్యదర్శి మల్లికార్జున శంకర్ కోశాధికారి పార్శం బిక్షపతి ఉపాధ్యక్షులు దిద్దిన వినోద్ రాగల అశోక్ తాటికొండ నాగనాథ్ మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ పాల్గొనడం జరిగింది.ద

తమిళనాడు, బెంగాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్

తమిళనాడు, నేటి శుభోదయ ::: తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ

యాంటీ ర్యాగింగ్,మత్తు పదార్థాల నివారణ,సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల నిజామాబాద్‌లో ఆంటీ ర్యాగింగ్,మత్తు పదార్థాల నివారణ,సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య హాజరై విద్యార్థులకు చట్టపరమైన అవగాహనతో పాటు,సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ర్యాగింగ్ ఒక తీవ్రమైన నేరమని,దానికి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం,భవిష్యత్తును దెబ్బతీస్తుందని తెలియజేశారు.అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.డ్రగ్స్ కు సంబంధించినటువంటి సమాచారము ఎవరికి తెలిసిన 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు.విద్యార్థులతో సే నోటు డ్రగ్స్ ఎస్ టు లైఫ్ అని నినాదం చేయించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ డా.క్రిష్ణ మోహన్,సూపరింటెండెంట్ డా.నాగమోహన్ లు మాట్లాడుతూ....కళాశాలలో ర్యాగింగ్‌కు జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని,విద్యార్థుల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ద్వారా ర్యాగింగ్,డ్రగ్ అబ్యూస్,సైబర్ క్రైమ్‌లపై సమగ్ర అవగాహన కల్పించారు.ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా,మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం,సైబర్ భద్రత పాటించడం పై ప్రతిజ్ఞ చేశారు.డ్రగ్స్ సంబంధించిన కరపత్రములు,పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ప్రకాష్ ఏసీపీ నిజామాబాద్,ఎం.సోమనాథంఏస్సీ,ఆర్ఎన్‌సీసీ,ఈగిల్ సెల్,వెంకటేశ్వరరావు ఏసీపీ సైబర్ క్రైమ్ నిజామాబాద్,ఆరెట్టి నారాయణ (అడ్వొకేట్),డా.జలగం తిరుపతి రావు,డా.కిషోర్,వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ రఘుపతి,నాగరాజు అధ్యాపకులు,వివిధ విభాగలకు చెందిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా యువతకు సువర్ణావకాశం



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి :"ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం" ప్రారంభం మై భారత్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోండి.సంగారెడ్డి: భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యువతకు వృత్తిపరమైన పని అనుభవాన్ని అందించేందుకు ప్రతిష్టాత్మకమైన "ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం" ప్రారంభించబడింది.సంగారెడ్డి జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు ప్రముఖ కంపెనీలలో శిక్షణ పొందుతూ, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మై భారత్ సంగారెడ్డి కేంద్రం కోరుతోంది.పథకం ప్రయోజనాలు:ఆర్థిక సాయం: ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 9,000 స్టైపెండ్ మరియు ఒకేసారి రూ. 6,000 జాయినింగ్ గ్రాంట్ లభిస్తుంది.క్షణ కాలం: 6 లేదా 9 నెలల పాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది.

పని అనుభవం: దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో ప్రత్యక్షంగా పని చేసే అవకాశంఅర్హతలు:వయస్సు: 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.ఉద్యోగ స్థితి: అభ్యర్థి ప్రస్తుతం ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగంలో ఉండకూడదు.విద్యార్హత: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ (××), డిప్లొమా, డిగ్రీ లేదా పీజీ (గ్రా+) చదివిన వారు అర్హులు.దరఖాస్తు విధానం సంగారెడ్డి జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హత మరియు ఆసక్తి ఉన్న రంగాన్ని బట్టి అధికారిక పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చు అని సంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మరియు కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు మరిన్ని వివరాలకు 9963056730 ని సంప్రదించగలరు పోర్టల్ సందర్శించండి

పుట్ట మధు మతి లేని మాటలు మానుకో

విజ్ఞులు విజ్ఞానవంతులు మా నాయకుడు శ్రీధర్ బాబు
ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఈత బరిగలతో తాటతీస్తాం
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్

మంథని, ఏప్రిల్-23, నేటి శుభోదయ:విజ్ఞులు, విజ్ఞానవంతులైన మన అందరి ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు అని అలాంటి మహా నాయకుని గురించి అవాకులు చవాకులు మాట్లాడడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును హెచ్చరించారు. గురువారం ఆయన కాంగ్రెస్ నాయకులు తో కలిసి డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ విజయవంతం కావడానికి ఓర్వలేక ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం నీ అవివేకానికి నిదర్శనమని ఆయన హితవు పలికారు. దొంగ నోట్లు, సారా కాంట్రాక్టులు, కలప స్మగ్లింగ్, గంజాయి స్మగ్లింగ్ లు చేసిన నీకు ప్రజా క్షేత్రంలో మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు అందరికీ ఆదర్శనీయుడని ఆయన పేర్కొన్నారు. విద్యావంతుడైన శ్రీధర్ బాబు హయంలో అనేక విద్యాసంస్థలు నెలకొల్పియారని విద్య లేని నీకు ఎలాంటి అవగాహన లేకుండా చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నావని ఆయన ఎద్దేవ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబుల పేరు వింటేనే నీకు వణుకు పుడుతుందని వారి పేరు ఉచ్చరించే అర్హత కూడా పుట్ట మధు నీకు లేదన్నారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప నిరుపేదలకు నువ్వు చేసింది ఏమీ లేదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చలువతోనే నువ్వు గతంలో రాజకీయంగా ఎదిగావన్న సంగతి మరిచిపోవద్దన్నారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టడం నీ నైజం అన్నారు. మా నాయకులు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుల గురించి తప్పుడు మాటలు మాట్లాడితే త్వరలోనే నీకు ఈత బరిగలతో దేహశుద్ధి చేస్తామని ఆయన హెచ్చరించారు. మా నాయకుడు మాకు సంయమనం పాటించమని చెప్పబట్టి మేము ఓపికతో ఉన్నామని మేము సహనం కోల్పోతే నీవు బయట తిరిగే పరిస్థితులు ఉండవని పుట్ట మధుకు సూచించారు. సభ్యత సంస్కారం గురించి ఏమాత్రం తెలియని నీకు శ్రీధర్ బాబు శీను బాబుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటిని నిలబెట్టుకోవడానికి ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉందని మీ నాయకుని పాలన మూలంగా రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తలెత్తిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆరెందగ్రామ శాఖ అధ్యక్షుడు ఊట్ల అనిల్ రెడ్డి మాట్లాడుతూ 103 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు శ్రీధర్ బాబు చలువతో ప్రారంభమయ్యాయని తెలిపారు. అలాగే మీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు నష్టపరిహారంగా 11 లక్షల 50 వేలు ఇప్పిస్తామని ఘోరంగా మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగుల రాజయ్య, ఈసంపల్లి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, లక్కే పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈసంపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, ఇందారపు అనిల్ లు పాల్గొన్నారు.

అత్మూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక 200 మందితో భారీగా పార్టీ లోకి చేరిక

అత్మూర్ గ్రామ సర్పంచ్ అర్చన యాదవు రావు పాటిల్తో పాటు కాంగ్రెస్ లో చేరిన దృశ్యం

నారాయణఖేడ్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ ప్రతినిధి:జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం అత్మూర్ గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అర్చన యాదవురావు పాటిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, డీసీసీ సభ్యుడు భాస్కర్ రెడ్డి సమక్షంలో ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అత్మూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షుడు రఫీయొద్దీన్ పటేల్, గ్రామ యూత్ ప్రెసిడెంట్ కలీమ్ పటేల్, ఇస్మాయిల్ సాబ్,రహీమ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్చన యాదవురావు పాటిల్తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని నాయకులు అభినందించి, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనిసూచించారు.కార్యక్రమంలో రసూల్ పటేల్, ఎజాస్ పటేల్, జమీర్ పటేల్, సతీష్ పటేల్, అశోక్ పటేల్, మహమ్మద్ ముస్తఫ్పా సాబ్, అబ్దుల్ రహిమాన్, మాజీద్, శివాజీ గౌడ్, వీర రెడ్డి, వాజీద్ పటేల్, జహంగీర్ సాబ్, వెంకట్ రెడ్డి, ఖయ్యుమ్, ప్రకాష్, వజ్జన్న, యూసుఫ్ మియా, అబ్జాల్ మియా, మహాతబ్ సాబ్, యదుల్, వైజనాథ్, నర్సప్ప, చందర్, లక్ష్మణ్, దత్తు, గుండన్నా, బాబూగౌండ, కిష్టప్ప, అక్బర్, బుద్ధు, పండరి, కాశినాథ్, గొల్ల అశోక్, నయుమోద్దీన్, వెంకట్, శంకర్, సురేష్, ఇస్మాయిల్, గౌతమ్, సుధాకర్, దత్తు, బక్కన్న, గొల్ల కృష్ణ, సంతు పటేల్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కుల నిర్మాణ భవనాలు సీజ్..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .:. గురువారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఏడు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై హైకోర్టు ఆర్డర్ మేరకు సీజింగ్ తొలగించి కట్టిన రెండు బిల్లింగ్ లను మళ్లీ సీజ్ చేసిన సి ఎం సి అధికారులను అభినందిస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తౌటి రెడ్డి. సంతోష్ రెడ్డి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం వారు ఇంకా 20 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఏడు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా తౌటి రెడ్డి సంతోష్ రెడ్డి కోరారు.

యం. ఏ నగర్ లో నూతన కమ్యూనిటీ భవన పూజ కార్యక్రమం

మియాపూర్ నేటి శుభోదయ.. : మియాపూర్ డివిజన్ పరిధిలోని యం .ఏ నగర్ కాలనీ ఓంకార క్షేత్రంలో నూతన కమ్యూనిటీ భవన నిర్మాణా పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించగా, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తయితే స్థానికులకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి తాను ఎప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కాలనీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ను నిలదీస్తాం.. నీరటి చంద్రమోహన్

శేరిలింగంపల్లి నేటి శుభోదయ..: శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపి నగర్ చెందిన సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు చంద్ర మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా పోలుస్తూ మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ పార్టీ కి ఈ దేశంలో పుట్టగతులు లేవు. ఈరోజు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు అనేవాడు ఉన్నాడా. వాళ్లేం మాట్లాడతారో వాళ్ళకే తెలుస్తలేదు దేశంలో కాదు, తెలంగాణ కూడ ప్రజలను అన్యాయం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. 6 గ్యారెంటీ ల పేరుతో కాలయాపన తప్ప ప్రజలకు ఏ గ్యారెంటీ లు నెరవేర్చలేరు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచెప్పాలంటూ బిజెపి రాష్ట్ర నాయకులు నేరేటి చంద్రమోహన్ మీడియా తరఫున ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా చేసుకుంటు పోతుంటే దేశంలో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలు లేవు. కాంగ్రెస్ పార్టీని పేదవాడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక హామీలు ఎదురు చూస్తున్నాడే గాని లబ్ది పొందడం లేదు. తెలంగాణ విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ అధికారబలంతో ప్రజలను పక్క తోవపట్టిస్తున్నారు కానీ ఆరు గ్యారంటీల హామీ ఇచ్చి 999 రోజులు కూడా దాటింది. కాంగ్రెస్ పార్టీకి హామీలు ఇవ్వడం తప్ప నెరవేర్చే స్థోమత లేదు. వచ్చే ఎన్నికల్లో ఏ ముఖంతో ఓట్లు అడగడానికి వస్తారు. ఈరోజు 420 హామీలే, 66 పథకాల తోనే పబ్బం గడుపుతున్నారు గాని ఏమీ చేయలేదు తెలంగాణ ప్రజలు,నిరుద్యోగ యువత చదువుకొని ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, పదేపదే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తున్న అని ప్రతి ఒక్క సభలో చెపుతున్నారు కానీ యువతకు ఏమి న్యాయం చేశారని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నేరేటి చంద్రమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి గురువారం చివరి రోజు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. అనంతరం రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గురువుల మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ తమ భవిష్యత్తును వెలుగొందించాలని సూచించారు.విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, వారి కష్టం వృథా కాకుండా కృషి చేయాలని హితవు పలికారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి, కుటుంబానికి గర్వకారణంగా నిలవాలని, ఉన్నత స్థాయికి చేరుకుని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ప్రేరేపించారు.కార్యక్రమం అనంతరం పాఠశాల అటెండర్‌ను సన్మానించి, ఆమె సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలోనగేష్, ఈశ్వర్, భీంరాజ్, రవికుమార్, సాయిరాం, అరుణ్, సాంబ, టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని బాబన్ సాబ్ పహాడ్ లో ముదిరాజుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ.... తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2022 సంవత్సరంలో రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ఆలయ నిర్మాణం పూర్తై విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

డీఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జీతం బిల్లులు ప్రాసెస్ చేయడానికి నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు

పెద్దపల్లి , ఏప్రిల్-23, నేటి శుభోదయ:జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.డి. అజీమ్ ఖాన్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ శ్రీ ఓ. రాము ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ల జీతాలు ఐఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో ప్రాసెస్ చేయడం కోసం సంబంధిత అధికారులచే నగదు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ నిర్వహించగా, సూపరింటెండెంట్ ఎం.డి. అజీమ్ ఖాన్ మరియు సీనియర్ అసిస్టెంట్ ఓ. రాము జీత బిల్లులు సిద్ధం చేయడం, ప్రాసెస్ చేయడం విషయంలో అక్రమాలు, అధికార దుర్వినియోగం చేసినట్లు తేలినట్లు పేర్కొన్నారు. విచారణలో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో పాటు, సంబంధిత వివరాల్లో అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు.అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల పరిశీలన మేరకు, సూపరింటెండెంట్ ఎం.డి. అజీమ్ ఖాన్ మరియు సీనియర్ అసిస్టెంట్ ఓ. రాము ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారులు ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు నిర్వహించకూడదు

డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్

పెద్దపల్లి, ఏప్రిల్ -23, నేటి శుభోదయ:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రామగుండం టౌన్ పరిధిలోని కంటి ఆసుపత్రులను ఇటీవల కాలంలో తనిఖీ నిర్వహించడం జరిగింది. అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అన్నారు. వీటిలో ఈ సందర్భంగా రెండు ఆసుపత్రులకు అనుమతి పత్రాలు లేనట్టు గుర్తించడం జరిగింది. వీరికి నోటీసులు జారీచేశాము అని అన్నారు. ఆప్టికల్ దుకాణాలు కంటి పరీక్షలు నిర్వహించరాదని అన్నారు. కేవలం డాక్టర్ ప్రిస్క్రైబ్ చేసిన అద్దాలను మాత్రమే ఇవ్వాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ప్రకారం అన్ని ఆసుపత్రులు, కంటి క్లినిక్స్, డయాగ్నొస్టిక్ కేంద్రం లు, క్లినిక్ లు, స్కానింగ్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేని వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పును హర్షించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 23 నేటి శుభోదయ :నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ....కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించడం ద్వారా న్యాయం గెలిచిందని పేర్కొన్నారు.కమిషన్ విచారణలో ప్రాథమిక నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన ప్రాముఖ్యత లేదని తేలిందన్నారు.ముఖ్యంగా సెక్షన్--8 కింద సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలకమని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు లపై రాజకీయంగా ఒత్తిడి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు.న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా,చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు.